జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php



విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763



సంపుటి 15 సంచిక 276 విశాఖపట్నం మంగళవారం 21 జూన్ 2022 8 పేజీలు వెల : 5.00





# టార్గెట్... టీడీపీ...!

## బీజేపీ నయా ప్లాన్

విజయవాడ, జూన్ 20, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ఏ క్షణంలోనైనా ముందస్తు ఎన్నికలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే అధికార, ప్రతిపక్షాలు కదనరంగంలోకి దూకాయి. గడప గడపకు ప్రభుత్వం పేరుతో అధికార పార్టీ, జిల్లాల పర్యటనలో చంద్రబాబునాయుడు ఉన్నారు. జనసేనాని అక్టోబరు 5వ తేదీ నుంచి బస్సు యాత్రకు శ్రీకారం చుడుతున్నారు. తెలుగుదేశం, జనసేన మధ్య పొత్తుల విషయం ఇంకా ఖరారు కాలేదు. కానీ జనసేనతో పొత్తున బీజేపీ ఏపీలోని తెలుగుదేశం పార్టీపై గురిపెట్టిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ వర్గాలను నివ్వెర పరిచిన దాడులు చెన్నై నుంచి వచ్చిన ఈడీ ప్రత్యేక బృందాలు అనంతపురం జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు జేసీ దివాకర్‌రెడ్డి, జేడీ ప్రభాకర్‌రెడ్డి ఇళ్లపై అకస్మాత్తుగా దాడిచేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామం తెలుగుదేశం పార్టీ వర్గాలను నివ్వెరపరిచింది. జేపీ ప్రభాకర్‌రెడ్డికి ఆఫ్రి కాలో కూడా వ్యాపారాలున్నాయి. దేనిపై ఈడీకి ఫిర్యాదు అందిందన్నది స్పష్టత లేనప్పటికీ దాడులు మాత్రం జరిగాయి. వాస్తవానికి వారికి దివాకర్ ట్రావెల్స్ పేరుతో రవాణా వ్యాపారం ఉన్నప్పటికీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిపై ఉక్కుపాదం మోపారు. గతంలో అశోక్ లేలాండ్ కంపెనీకి చెందిన బస్సులను అక్రమంగా రిజిస్టర్ చేశారన్న కారణంగా ఆయనపై కేసు నమోదు చేసి జైలుకు వెళ్లొచ్చారు. ఈశాన్య రాష్ట్రాలతో ఈ కేసుకు సంబంధం ఉండటంతో ఏపీ పోలీసులు ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదు ఆధారంగానే ఈడీ సోదాలు చేసిందని జేసీ అనుచరులు చెబుతున్నారు. పార్టీలో చేరకపోతే ఈడీ, సీబీఐ దాడులు? భారతీయ జనతాపార్టీ ఏపీ ఇన్‌ఛార్జి సునీల్ దేవధర్ ఇటీవల జేసీ ప్రభాకర్‌రెడ్డితో సమావేశమయ్యారు. తమ పార్టీలో చేరమని కోరారు. ఆయన నిరాకరించడంతో ఈడీ దాడులు జరిగాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని తెలుగుదేశం పార్టీ ఆసక్తి చూపిస్తున్నప్పటికీ ఢిల్లీలోని పెద్దలు మాత్రం నిరాకరిస్తున్నట్లుగా తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేస్తే ఆ లోటును బీజేపీతో భర్తీచేయాలనేది కేంద్ర పెద్దల ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో ఏమాత్రం బలంలేని, కనీసం ఒకశాతం ఓటుబ్యాంకు కూడా లేని బీజేపీలో చేరడంవల్ల ఎటువంటి రాజకీయ జీవితం ఉండదనేది ఏపీలోని అన్ని పార్టీల నేతల ఏకాభిప్రాయంగా ఉంది. కోస్తాకు చెందిన సీనియర్ నేతతో కూడా మాట్లాడిన బీజేపీ నేతలు? తెలుగుదేశం పార్టీలో ఉన్న పారిశ్రామికవేత్తలతోపాటు బలమైన నేతలుగా ఉన్నవారందరిపై బీజేపీ దృష్టిసారించిందని భావిస్తున్నారు. రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన సూచనల మేరకు ఎవరెవరు (మిగతా 6లో..)

### సంస్కరణలు..
# దేశం మేలుకే..:మోడీ



బెంగళూరు,ప్రజాపాలన ప్రతినిధి: చాలా నిర్ణయాలు , సంస్కరణలు మొదట్లో చూడడానికి కొంత ఇబ్బందికరంగా అనిపించినా పోనుపోనూ సంస్కరణల ప్రయోజనాలను దేశం గ్రహించగలుగుతుందని, దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అగ్నిపథ్ పథకంపై ఉద్యోగ ఆశాహహులు, మాజీ సైనికులు, విపక్షాల నుంచి విమర్శలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో నేరుగా ఆ విషయాన్ని ప్రస్తావించకుండా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని సోమవారంనాడు ప్రారంభిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. జూలై నుంచి రిజిస్ట్రేషన్దీనికి ముందు, ఆర్మీలో అగ్నివీరుల కోసం భారత సైన్యం సోమవారంనాడు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఏడాది జూలై నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు మొదలవుతాయని పేర్కొంది. అగ్నివీరులకిచ్చే వేతన ప్యాకేజీ, సెలవులు, నిబంధనల వివరాలను నోటిఫికేషన్‌లో పొందుపరిచింది. భారత నావికాదళంలో రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ జూన్ 21న వెలువడుతుందని, వైమానికాదళంలో రిక్రూట్‌మెంట్ కోసం జూన్ 24న నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపింది

# టిడ్కో ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

## పట్టణాభివృద్ధిపై సీఎం జగన్ కీలక ఆదేశాలు



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం, కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై సీఎం సమీక్షించారు. త్వరగా ఇళ్లను పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రభుత్వం వచ్చాక మూడేళ్లలో రూ.4500 కోట్లు ఖర్చుచేశామని, ఇంకా కనీసంగా మరో రూ.6 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని అధికారులు వివరించారు.నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థల్లో రోడ్ల అభివృద్ధిపై సీఎం సమీక్షించారు. 16762 రోడ్లకు సంబంధించి 4396,65 కి.మీ మేర రోడ్ల కోసం రూ.1826.22 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఇప్పటికే 55.15 శాతం పనులు పూర్తయ్యాయి. వీటితో పాటు రోడ్లపై గుంతలు పూడ్చే పనులు కూడా ముమ్మరంగా చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. 15 జులై కల్లా రోడ్లపై గుంతలు లేకుండా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటికే 51.92శాతం పనులు పూర్తయినట్లు అధికారులు వివరించారు. పార్టీలోకి వస్తే బాగుంటుందో ఆలోచించుకొని వారందరితో సునీల్ దేవధర్ మాట్లాడుతున్నారు.

(మిగతా 2లో..)

## భారత్ బంద్‌తో భారీ ట్రాఫిక్ జామ్.. రాష్ట్రాల్లో హై అలర్ట్



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన అగ్నిపథ్ స్కీమ్‌ను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కొన్ని సంఘాలు ఇవాళ భారత్ బంద్‌కు పిలునిచ్చాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో బంద్ పాటిస్తున్నారు. ఢిల్లీ-గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వేపై సర్‌హౌల్ బోర్డర్ వద్ద భారీ స్థాయిలో ట్రాఫిక్ జామైంది. వచ్చిపోయే వాహనాలను ఢిల్లీ పోలీసులు తనిఖీ చేస్తున్నారు. దీంతో ఎక్స్‌ప్రెస్‌వేపై ఎక్కడిక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది.ఏపీలోని విజయవాడలో రైల్వే స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్‌లోకి ఆందోళనకారులు ప్రవేశించకుండా ఉండేందుకు వైర్లను అమర్చారు. నగరంలోని అన్ని ప్రధాన కూడళ్ల వద్ద అదనపు బలగాలను మోహరించారు.ఇక యూపీలోని గోరఖ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. భారత్ బంద్ నేపథ్యంలో కొన్ని రైళ్లను రద్దు చేశారు. కనీసం 4 గంటల నుంచి స్టేషన్‌లో ఎదురుచూస్తున్నట్లు కొందరు (మిగతా 2లో..)

## ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ.. దీక్షకి దిగిన అయ్యన్నపాత్రుడు కుమారుడు



నర్సీపట్నం, ప్రజా పాలన ప్రతినిధి:ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ నర్సీ పట్నంలో అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ దీక్షకి దిగారు. తమ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో ఆయన దీక్షకు కూర్చున్నారు. మరోవైపు చుట్టుపక్కల జిల్లాల నుంచి నర్సీపట్నం బయల్దేరిన టీడీపీ నేతలు, కార్యకర్తలను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. నర్సీపట్నంకు వెళ్లకుండా తణుకులో మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణను, వెన్నెలపాలెంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని హౌస్ అరెస్ట్ చేశారు.సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు ఇంటి గోడను కూల్చివేసిన ఘటనపై ఆ పార్టీ శ్రేణులు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో గోడ కూల్చివేత, బీసీలపై దాడులు, హత్యలను నిరసిస్తూ ఛలో నర్సీపట్నం కార్యక్రమానికి టీడీపీ శ్రేణులు పిలుపునిచ్చాయి.

# భారత్ బంద్ పాక్షికం.. కర్నూల్ జిల్లాలో భారీ బందోబస్తు



కర్నూలు,ప్రజాపాలన ప్రతినిధి:అగ్నిపథ్ రద్దు చేయాలంటూ వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, విద్యార్థి సంఘాలు భారత్ బంద్ పిలుపు మేరకు కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాలో బంద్ పాక్షికంగా కొనసాగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. మిగిలిన ప్రైవేట్, వాణిజ్య కార్యాలయాలు తెరచుకున్నాయి. ఇక ఆర్టీసీ యథావిధిగా బస్సులను తిప్పింది. దీంతో బంద్ ప్రభావం పెద్దగా కనిపించలేదు. కాగా భారత్ బంద్ నేపథ్యంలో కర్నూలు, నంద్యాల జిల్లాలోని రైల్వే స్టేషన్లు, పోస్ట్ ఆఫీసులు, బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్ తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం గమనార్హం.ఎలాంటి సంఘటనలకు తావులేకుండా ఉదయం నుంచే ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద దాదాపు 500 మంది పోలీసులు పహారా కాశారు. చుట్టుపక్కల ప్రాంతాలను (మిగతా 2లో..)


ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## సచివాలయనిర్మాణం నిబంధనలమేరకు జరిగేలా చూడాలి: మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్



వేటపాలెం, జూన్ 20, ప్రజాపాలన : ప్రభుత్వ నిబంధనల మేరకు, సచివాలయం నిర్మాణం జరిగేలా చూడాలని,నిబంధనలకు విరు ద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ను కోరారు. వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం గ్రామపంచాయితీ లో సచివాలయ నిర్మాణము విషయములో , సచివాలయము -1 నిర్మించిన పరిధిలోనే సచివాలయం-2 నిర్మించుటకు, కొంతమంది ప్రయత్నిస్తుం డటాన్ని, గ్రామపంచాయితీలోని కొన్ని ప్రాంతాల ప్రజ లు దీనిని వ్యతిరేకిస్తూ, ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే, ఈ నిర్మాణము జరగాలని , పంచాయతీలోని ప్రజలు, చీరాల మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ తో కలసి, బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కి, లిఖిత పూర్వకంగా,వినతి పత్రం అందజేశారు. కార్యక్ర మములో ఆమంచి తోపాటు, చీరాల , వేటపాలెం జడ్పీటీసీ లు ఆకురాతి పద్మిని, బండ్ల తిరుమలాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు , ఏఎంసీ డైరె క్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బంద్‌తో భారీ ట్రాఫిక్ జామ్.. రాష్ట్రాల్లో హై అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణికులు తెలిపారు. ట్రైన్ స్టేటస్ చెక్ చేస్తే రద్దు అయినట్లు లేదని, కానీ స్టేషన్‌కు వస్తే ఆ రైలును రద్దు చేసినట్లు చెబుతున్నారని ప్రయాణికులు ఆరోపించారు. ఢిల్లీలో కొందరు కాంగ్రెస్ నేతలు అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీని ఈడీ విచారిస్తున్న విషయం తెలిసిందే. ఈ అంశంలోనూ కాంగ్రెస్ నేతలు జంతర్ మంతర్ వద్ద నిరసనలో పాల్గొన్నారు. మల్లిఖార్జున్ ఖర్గే, సల్మాన్ ఖుర్షీద్, కే సురేశ్, వీ నారాయణస్వామితో పాటు ఇతర నేతలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. అగ్నిపథ్ స్కీమ్‌కు వ్యతిరేకంగా కొన్ని రాష్ట్రాల్లో నిరసనలు భగ్గుమన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ ఆయా రాష్ట్రాల్లో హై అలర్ట్ పాటిస్తున్నారు.

## టిడ్కో ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్ పోర్టుల నుంచి నగరాలకు వెళ్లే రోడ్లను అందంగా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. గన్నవరం నుంచి విజయవాడ, భోగాపురం నుంచి విశాఖపట్నంకు వెళ్లే రహదారులు అందంగా తీర్చిదిద్దాలన్నారు. నగరం అందాలను మెరుగుపరిచేలా ఉంచాలని, రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఎంపిక చేసిన రోడ్లను ఇదే రకంగా అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. మురుగునీటి జలాల శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. "కృష్ణా గోదావరి నదులు, వాటి పంటకాల్వలు మురుగునీటి వల్ల కలుషితం అవుతున్నాయి. శుద్ధిచేసిన తర్వాతనే అవి కాల్వల్లోకి, నదుల్లోకి చేరాలి. ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టిపెట్టండి. ఇప్పటివరకూ చేపట్టిన పనులు, ఎక్కడెక్కడ మురునీటి శు ద్ధి సదుపాయాలు ఉన్నాయి? ఎక్కడెక్కడ పెట్టాలి? తదితర అంశాలపై పూర్తిస్థాయి కార్యాచరణతో నివేదిక సమర్పించాలని" సీఎం పేర్కొన్నారు. విజయవాడలో కాల్వల సుందరీకరణపైనా నివేదిక ఇవ్వాలన్నారు. పంట కాల్వల్లో చెత్త , ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నగరాలు, పట్టణాల్లో నిర్మాణాల్లో ఉన్న ఫ్లై ఓవర్లను, ఆర్వోబీలను సత్వరమే పూర్తి చేయాలన్నారు. అనుమతులు మంజూరైన చోట వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.

## భారత్ బంద్ పాక్షికం.. కర్నూల్ జిల్లాలో భారీ బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మోహరించడం జరిగింది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద పోలీసులు ఏర్పాటు చేయడంతో పాటు నగరంలో ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయడంతో పాటు రైల్వే స్టేషన్, బస్టాండ్, లాడ్జిలో, వివిధ వాహనాలను విస్తృతంగా తనిఖీ చేపట్టారు. వీటితో పాటు ప్రధాన కూడళ్ళలో చెక్ పోస్టులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఉమ్మడి జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీసులు డేగ కన్ను వేశారు.. అలాగే బాడీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసి పోలీసులు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ మొబైల్ వాహనాలు విస్తృతంగా నగరాల్లో తిరుగుతూ బందోబస్తు పర్యవేక్షణ చేశారు.

## అట్లూరిని పరామర్శించిన యార్లగడ్డ ..



గన్నవరం ప్రజా పాలన ప్రతినిధి జూన్20 : ప్రముఖ పారిశ్రామిక వేత్త, వైసీపీ నాయకులు యార్లగడ్డ వెంకట్రావు ఆదివారం కృష్ణాజిల్లా ఎపియుడబ్ల్యుజె ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ ను పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్ స్టార్ ఆస్పత్రిలో గుండె ఆపరేషన్ అనంతరం చికిత్స పొందుతున్న అట్లూరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాసేపు అట్లూరితో ముచ్చటించారు.

# స్వయం ఉపాది చేపట్టి మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలి: జడ్పి చైర్ పర్సన్





మచిలీపట్నం కలెక్టరేట్ : జూన్ 20, ప్రజాపాలన :తక్కువ కాల వ్యవధిలో స్వయం ఉపాది చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వ ,స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆసక్తి కలిగిన యువతులకు, మహిళలకు డిమాండు కలిగిన చేతి వృత్తుల0దు శిక్షణలు ఇవ్వనున్నట్లు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారికా రాము అన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా పరిషత్ చైర్ పర్సన్ చాంబర్ లో జరిగిన గ్రామీణ మహిళకు వివిధ చేతి వృత్తులందు శిక్షణకు సంబంధించి పలువురు అధికారులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, వివిధ సంస్థల రిసోర్స్ పర్సన్ లతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ, ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా మహిళాసాధికారికతకు లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి మహిళా పక్షపాతిగా మన దేశంలోనే ఈ ప్రభుత్వం పేరు తెచ్చుకున్నదన్నారు. రాష్ట్రంలోని అక్కా చెల్లెమ్మలు జీవితాల్లో ఆర్థిక, సామజిక, రాజకీయ చైతన్యనినికి అన్ని విధాలా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. పుట్టిన బిడ్డ మొదలుకుని అలసి సొలసి పనిచేయలేని ముసలి వాళ్ళ వరకూ ప్రతి ఒక్కరి అవసరాలను ప్రభుత్వం గుర్తించి అందుకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను రూపొందించి అమలు చేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి దక్కుతుందన్నారు. ప్రభుత్వ , స్వచ్ఛంద సంస్థల ద్వారా" వివిధ చేతి వృత్తులందు శిక్షణలు కల్పించాలన్నారు. మహిళల తమకు తాముగా ఆర్థిక స్థితిగతులను అభివృద్ధి పరుచుకోగలమన్న ఆత్మవిశ్వాసాన్ని కలిగించి గ్రామీణ. ప్రాంతాలలోని మహిళలను, యువతులను గుర్తించి చేతివృత్తుల0దు శిక్షణలు పొందేలా కృష్ణా జిల్లా పరిషత్ ప్రోత్సహించనుందన్నారు. వచ్చేనెల ( జులై ) 15 వ తది నుంచి మార్చి నెల వరకు 8 మాసాల వ్యవధిలో పలు మండలాల్లో టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సు, మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ, శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నిరుద్యోగం రూపుమాపడానికి, మహిళా సాధికారిత సాధించడానికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు. చాలా అంశాలలో శిక్షణలు కల్పించడం జరుగుతుందని, శిక్షణ అనంతరం సర్టిఫికెట్లను, సబ్సిడీ సైతం అందచేస్తామని జడ్పి చైర్ పర్సన్ అన్నారు. జిల్లాలోని మహిళలందరకు శిక్షణల వివరాలను తెలియచేసి కుటుంబ శ్రేయస్సు కోసం పరితపించే మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రోత్సహిద్దామని ఆమె అన్నారు. మహిళలు శిక్షణలు పొందిన చేతివృత్తులకు సంబంధించిన యూనిట్స్ , కుట్టు మిషన్లు తదితం యంత్ర పరికరాలు బ్యాంక్ ల ద్వారా రుణ సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తామన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులైన మహిళలకు లింకేటి ఋణాలను అందించడానికి కృషి చేస్తామన్నారు. శిక్షణలు పొందిన మహిళలు వారు ఉత్పత్తి చేయు ప్రొడక్ట్స్ కు మార్కెటింగ్ విషయమై సహకారమందించి ప్రణాళికాబద్ధమైన సమిష్టి కృషి చేసి, మహిళలను ఆర్థికంగా శక్తిమంతులను చేయడానికి కృష్ణాజిల్లా పరిషత్ సంసిద్ధంగా ఉందని చైర్ పర్సన్ ఉప్పాల హారికా రాము పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పి సిఇఓ సూర్య ప్రకాష్, డిప్యూటీ సిఇఓ జి. శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎన్. వెంకట్రావు, ఐ సి డి ఎస్ పి డి సువర్ణ, జడ్పి సూపరెండెంట్ దారపు శ్రీనివాసరావు ( దాశ్రీ ), డాక్టర్ పట్టాబి మెమోరియల్ గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ నాగేంద్ర ప్రసాద్, జన శిక్షణ సంస్థాన్ ( విజయవాడ ) ఛైర్మెన్ పూర్ణిమ, అభయ ఎడ్యుకేషన్ సొసైటీ ( విజయవాడ ) డైరెక్టర్ జానకి, శ్రీ సీతారామ గార్మెంట్స్ ( గుడివాడ ) తరుపున చాముండేశ్వరి, శ్రీ సూర్య ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ( మచిలీపట్నం )సూర్యకుమారి, ఎవేక్ ఆర్గనైజేషన్( మచిలీపట్నం ) ఎన్. నాగప్రసాద్ పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం: కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, జూన్ 20, ప్రజాపాలన :తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన సందర్భంగా సోమవారం రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, పి.వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో పలువురు రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు మాజీ మంత్రి, కొల్లు రవీంద్ర ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని బ్రాహ్మణుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, కొల్లు రవీంద్ర మాట్లాడుతూ. గత టీడిపి ప్రభుత్వంలో బ్రాహ్మణుల లోని పేదరికాన్ని చూసి చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు అన్నారు. లోక సమస్త సుఖినోభవంతు అంటూ అందరి మంచి కోరుకునే బ్రాహ్మణులు నేడు ఆర్థికంగా ఎన్నో రకాల ఇబ్బందులకు గురిఅవుతున్నారు అన్నారు. బ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకునేందుకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తే, నేటి వైసీపీ ప్రభుత్వం ఆ బ్రాహ్మణ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి నిరు పేద బ్రాహ్మణులకు నేటి వైసీపీ ప్రభుత్వం అన్యాయం చేస్తోంది అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆలయాలు, గోశాలల పై దాడులు పెరిగాయన్నారు. బ్రాహ్మణులకు ఏ సమస్యలు ఎదురైనా అండగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ఉంటుంది అన్నారు. రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, పి.వి. ఫణి కుమార్ మాట్లాడుతూ. గతంలో బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యుడు, కొనకళ్ల నారాయణరావు ల సారథ్యంలో ఎంతోమంది నిరుపేద బ్రాహ్మణులకు బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా ఆర్థికంగా చేయూతను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. మరల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా పథకాలు అమలు అవుతాయని, కావున బ్రాహ్మణులు అందరూ బ్రాహ్మణ సంక్షేమం కోరే తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని కోరారు. అనంతరం మాజీ మంత్రి కొల్లు రవీంద్ర కు జన్మదిన సందర్భంగా వేద పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, పి.వి. ఫణి కుమార్ తో పాటుగా రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు, లోల్ల కుటుంబ శాస్త్రి, హేమాద్రి లీలా ప్రసాద్, కొలి పాక నాగేంద్ర శర్మ, ఎర్ర పోతు మణికంఠ, రాము, టీడిపి నాయకుడు, వేముల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి: డాక్టర్ రాజ్యలక్ష్మి



ఉండి, జూన్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే తుగ్లక్ పరిపాలనలా ఉందని రాష్ట్రం మరో శ్రీలంకలా మారుతుందేమోనని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు అధ్యక్షతన ఉండి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన తెలుగు మహిళ కార్యక్రమంలో డాక్టర్ రాజ్యలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రజల్లోకి వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు తెదేపా కార్యకర్తలతో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. అనంతరం శాసనసభ్యులు మంతెన రామరాజు ఆధ్వర్యంలో తెదేపా మహిళా నేతలు డాక్టర్ రాజ్యలక్ష్మిని ఘనంగా సత్కరించారు. జిల్లా అంతటా పార్టీకి సేవలు అందించాలని ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మిని జిల్లా నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నెగంటి రూతుకళ, తెలుగు మహిళా సభ్యులు బొర్రా సుజాత, వి అనంత లక్ష్మీ, కె రమాదేవి, యండి రిజవన్ కాతున్, పాపోలు లీలా కుమారి, దొంగ భారతి, బత్తుల శ్యామల, వార్డు కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్ర సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం: వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు



చీరాల, జూన్ 20, ప్రజాపాలన : ప్రజా సంక్షేమం, రాష్ట్ర శ్రేయస్సు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి లక్ష్యమని, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. చీరాల మండలం కొత్తపాలెం సచివాలయం పరిధిలో నిర్వహించిన, గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, అనంతరం గ్రామంలో లబ్దిదారులను కలిసి, గ్రామంలో సమస్యలను, చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్ గ్రామస్తులను అడిగి తెలుసు కున్నారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఎంపీడీఓ సాంబశివరావు,ఏపీఎం సుబ్బారావు, పంచాయితీ సెక్రటరీ ,సచివాలయ సిబ్బంది, కావూరి బాలకోటిరెడ్డి, బక్కా శివప్రసాద్ రెడ్డి, ఏడుకొండల రెడ్డి,శ్రీనివాసరెడ్డి,మునిసిపల్ వైస్ ఛైర్మన్ జైసన్ బాబు,దేవరపల్లి బాబురావు,ఆసాది అంకాలరెడ్డి,బక్కా చిన అద్దంకి రెడ్డి , చీరాల ఆర్ బి కె ఛైర్మన్ రమణారెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ బోయిన కేశవులు, వేటపాలెం ఆర్ బి కె ఛైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, గోలి గంగాధర్ మురళి, దాసరి రామకృష్ణ ,చిలుకోటి శ్రీనివాసరావు ,మల్లి రామకృష్ణ ,మున్నంగి అరుణ్ ,ఎరిపిల్లి రమణ,గద్దం శ్రీనివాసరావు ,లేళ్ల శ్రీధర్, బట్ట శ్రీను, నాదెండ్ల కోటేశ్వరరావు, పులి వెంకటేశ్వర్లు, గవిని పోతురాజు, పులి శ్రీనివాసరావు, జంగిలి రామారావు, బండికళ్ళ నరేష్,క్రాంతి, వాసిమళ్ల బ్రదర్స్ ,కీర్తి వెంకట్రావు, ఎబినైజర్ ,సల్లూరి అనిల్ ,కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకు సచివాలయనిర్మాణం జరిగేలా చూడాలి: మాజీ ఎమ్మెల్యే ఆమంచి



వేటపాలెం, జూన్ 20, ప్రజాపాలన : ప్రభుత్వ నిబంధనల మేరకు, సచివాలయం నిర్మాణం జరిగేలా చూడాలని,నిబంధనలకు విరు ద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ను కోరారు. వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం గ్రామపంచాయితీ లో సచివాలయ నిర్మాణము విషయములో , సచివాలయము -1 నిర్మించిన పరిధిలోనే సచివాలయం-2 నిర్మించుటకు, కొంతమంది ప్రయత్నిస్తుండటాన్ని, గ్రామపంచాయితీలోని కొన్ని ప్రాంతాల ప్రజ లు దీనిని వ్యతిరేకిస్తూ, ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే, ఈ నిర్మాణము జరగాలని , పంచాయతీలోని ప్రజలు, చీరాల మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్‌తో కలసి, బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కి, లిఖిత పూర్వకంగా,వినతి పత్రం అందజేశారు. కార్యక్ర మములో ఆమంచి తోపాటు, చీరాల , వేటపాలెం జడ్పీటీసీ లు ఆకురాతి పద్మిని, బండ్ల తిరుమలాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు , ఏఎంసీ డైరె క్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం ఎంపీటీసీకి మాతృవియోగం

గోకవరం ప్రజాపాలన పోతది జూన్20: గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామ ఎంపీటీసీ సభ్యులు కొత్తపల్లి చిన్నిబాబు మాతృమూర్తి కొత్తపల్లి సీత మృతి చెందారు. అనారోగ్య కారణంగా ఆమె మృతి చెందినట్లు తెలిసింది. నాలుగు నెలల క్రితమే ఎంపీటీసీ చిన్నబాబు తండ్రి మాజీ గ్రామ ఉపసర్పంచ్ కొత్తపల్లి లక్ష్మీనారాయణ మృతి చెందారు. ఎంపీటీసీ మాతృమూర్తి సీత మృతి పట్ల గ్రామ సర్పంచ్ బత్తుల వెంకట రామకృష్ణ (శ్రీను), ఉప సర్పంచ్ మాదేటి గాయత్రి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆకుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

# రావులపాలెం జనసేన సర్పంచ్ అభ్యర్థి చిర్రా శ్యామల నాగరాజు మరియు వారి అనుచరులు తెలుగుదేశం పార్టీలోనికి చేరిక



రావులపాలెం(ప్రజాపాలన ప్రతినిధి) :రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు, పెద్దలు ఆద్వర్యములో జనసేన పార్టీ తరుపున రావులపాలెం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన చిర్రా శ్యామల నాగరాజు వారి అనుచరులు 35 మంది జనసేన, వైస్సార్సీపీ పార్టీలకు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ లోనికి చేరడం జరిగింది. వీరితో పాటు వీరి కుటుంబ సభ్యులు సుమారు 100 మంది పార్టీ తీర్ధం పుచ్చుకొన్నారు. వీరందరికీ బండారు తెలుగుదేశంపార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈచేతకాని, అసమర్థ, దద్దమ్మ వైసీపీ ప్రభుత్వంపై తెలుగుదేశంపార్టీ చేస్తున్న అలుపెరుగని పోరాటానికి, కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు నాయకత్వంపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులై బండారు స్వగృహం నందు ఆయన సమక్షంలో తెలుగుదేశంపార్టీ లోనికి చేరడం జరిగింది. ఈసందర్భంగా బండారు మాట్లాడుతూ ప్రజలు జగన్మోహనరెడ్డి ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలకు, నియంత్రణ లేని నిత్యావసర వస్తువుల ధరలకు, కరెంటు చార్జీలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఒకటేమిటీ అన్నీ పెంచుకొంటూ పోతున్న ఈ ప్రభుత్వం పట్ల విసిగివేసారి పోయారని, త్వరలో ఈ ప్రభుత్వాని బంగాళాఖాతంలో కలిపెయ్యడానికి సిద్దంగా వున్నారని అయన అన్నారు.

తెలుగుదేశం పార్టీపైన, నాపైన నమ్మకంతో పార్టీలోనికి చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని, రానున్నది మన తెలుగుదేశం ప్రభుత్వమేనని, మనందరం ఒక కుటుంబంగా పనిచేసి చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, నేను మీ కష్టసుఖాలలో మీ వెన్నంటే వుంటానాని బండారు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామారావు, కేతా శ్రీను, చిలువూరి సతీష్ రాజు, ముత్యాల బాబ్జి, పడాల బులికొండారెడ్డి, దాట్ల రాకేశ్ వర్మ, కాసా సాగర్, సవరపు శ్రీను, కడియం చిన్నా, కర్రి రామకృష్ణారెడ్డి, కముజు శ్రీను, గందం రామాంజనేయుల, కాశీ రాజ్ కుమార్, కోట వెంకటేశ్వరరావు, ఇళ్ల సతీష్, , చిట్టూరి శ్రీనివాసరావు, కొప్పిశెట్టి ప్రసాద్, చిట్టూరి తాతాజీ, బండారు రాజేష్, బొంతు రాంబాబు మరియు, దేవరపల్లి, రావులపాలెం మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువత, ఎం ఆర్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు....

## వైసీపీ పాలన పై ప్రజల్లో వ్యతిరేకత: డా.చదలవాడ



నరసరావుపేట.జూన్ 19.(ప్రజాపాలన ప్రతినిధి): వైసిపి మూడేళ్ల పాలన పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట




మండలం కాకాని గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు,కార్యకర్తలు ఏర్పాటు చేసిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ విజయం సాధించి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. జగన్ ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పంటల బీమా మంజూరు అస్తవ్యస్తంగా ఉందని,అర్హులైన రైతులకు పంటల బీమా మంజూరు కాకపోవడం విచారకరమన్నారు.వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, జగన్ పోవాలి...చంద్రబాబు రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రజలు గడపగడపకు ఈ కార్యక్రమంలో ప్రజలు వైసీపీ ఎమ్మెల్యేలను చీదరించుకుంటున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను నాయకులు,కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీడీపీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు, మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడి ఇంటిపై దాడి దుర్మార్గపు చర్య



నరసాపురం, జూన్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంటిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్యని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు ఇంటిపై అర్ధరాత్రి 3 గంటలకు సుమారు మూడువందల మంది పోలీసులతో విద్యుత్ సరఫరా నిలిపివేసి అయ్యన్న ఇంటి ప్రహరీ గోడను కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు ఇదొక నిదర్శనమని వీటిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో బీసీ నాయకులైన కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పితాని సత్యనారాయణ వంటి నేతలపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన దుశ్చర్యలు, బీసీలను అణగదొక్కే విధంగా ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈరోజు అయ్యన్నపై కూడా మీ కుట్రలను, కుతంత్రాలను ఉపయోగించినా ఆయన ఇంటిపై దాడిని ఖండిస్తూ న్యాయస్థానాలు న్యాయం వైపు నిలబడినందుకు న్యాయమూర్తులకు హర్షధ్వానాలు తెలియజేస్తున్నామని తెలుగుదేశం పార్టీ అయ్యన్నపాత్రుడుకు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు జక్కం శ్రీమన్నారాయణ, పాలూరి బాబ్జి, భూపతి వెంకటనరేష్, సంకు భాస్కరనాయుడు, భోగిరెడ్డి ముత్యం, అడ్డగళ్ళ సీతయ్య, మల్లాడి మూర్తి, షేక్ హుస్సేన్, దొంగ పద్మారావు, అందే రామకృష్ణ, బల్ల శ్రీను, కడిమి ప్రవీణ్, ముస్కుడి రవి, తిరుమాని శశిదేవి, కొలచన పద్మ, బోరా చిన్నాయమ్మ, బస్వాని నాగమణి పాల్గొన్నారు.

## బలహీన వర్గాలులో భయాందోళనలు కలిగించి అణచి వేయడం కోసమే బీసీ నేతలుపై దాడులు చేస్తున్నారు...

**రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులుబండారు సత్యానందరావు..**



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి): కోనసీమజిల్లా కొత్తపేట నియోజకవర్గం వాడపాలెం గ్రామంలో బండారు ఇంటివద్ద బి.సి.నాయకులు, సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడుకు సపోర్ట్ గా నిరసన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా బండారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకి



వెన్నంటి ఉంటున్నారనే అక్కసుతో బలహీన వర్గాలుపై వైసీపీ ప్రభుత్వం దాడులు చేయిస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాలోని సహజ సంపదపై కన్నేసిన %ూ1,ూ%2 లు వారిని అడ్డు కుంటారనే భయంతో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు.పల్లా శ్రీనివాస్.సబ్బం హరి వంటి బలహీన వర్గాలు నేతలు కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేశారు.. సబ్బం హరి వంటి నేత మరణం విచారించ దగ్గది...రాష్ట్రంలోనే కాదు గ్రామాలలో సైతం ముఖ్యంగా కొత్తపేట నియోజకవర్గంలోను పదులు సంఖ్యలో బీసీ నేతలుపై అక్రమ కేసులు బనాయించారు. వైసీపీ ప్రభుత్వం.నేతలు అధికార దుర్వినియోగానికి బీసీ నేతలు ఇళ్ళు,గోడలు కూల్చివేత పరాకాష్ట... ఈకార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామారావు, కేతా శ్రీను, చిలువూరి సతీష్ రాజు, ముత్యాల బాబ్జి, పడాల బులికొండారెడ్డి, దాట్ల రాకేశ్ వర్మ, కాసా సాగర్, సవరపు శ్రీను, కడియం చిన్నా, కర్రి రామకృష్ణారెడ్డి, కముజు శ్రీను, గందం రామాంజనేయుల, కాశీ రాజ్ కుమార్, కోట వెంకటేశ్వరరావు, ఇళ్ల సతీష్, , చిట్టూరి శ్రీనివాసరావు, కొప్పిశెట్టి ప్రసాద్, చిట్టూరి తాతాజీ, బండారు రాజేష్, బొంతు రాంబాబు మరియు రావులపాలెం మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువత, పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు జూన్20ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని తుర్లపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభు యేసు విగ్రహాన్ని శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు యేసు బోధనలు ఆచరణీయమని , తోటివారికి సహాయ ప డాలనే ప్రభు ఆదేశానుసారం ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయాన్ని సాటివారికి అందజేయాలని తెలి పారు , ఈ కార్యక్రమంలో ఎంపీపీ , గ్రామ సర్పంచ్, వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల జూన్ 20 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లో మండల పరిషత్ నిధులు రూ.12 లక్షల అంచనా వ్యయంతో భావన థియేటర్ ఫైర్ స్టేషన్ బజార్ నుం డి నూతనంగా నిర్మించనున్న సిసి డ్రైనేజ్ నిర్మాణ ప నులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మో హన్ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ కంచికచర్ల పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని ,ముఖ్యంగా పట్టణంలో సిసి డ్రైనేజీల నిర్మాణం - వా టర్ పైప్ లైన్లు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ సి ద్ధం చేశామని తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ ఉప సర్పంచ్ ,ఎంపీటీసీ సభ్యులు ,వార్డు స భ్యులు , పంచాయతీ కార్యదర్శి , కాంగ్రెస్ పార్టీ నా యకులు పాల్గొన్నారు.

## భారతదేశం బిన్నత్వంలో ఏకత్వం కలిగినది: ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



నందిగామ జూన్ 20 ప్రజా పాలన ప్రతినిధి:మహమ్మ ద్ ప్రవక్త పై అవివేకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా ముస్లిం జే.ఏ.సి ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన నిరసన సభలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జ గన్ మోహన్ రావు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ భారత దేశం అంటేనే విభిన్న సంస్కృతులు విభిన్న మతాలు కులాలు ఉన్నప్పటికీ మనమంతా ఒకటే అనే నినా దం భారతదేశంలో వినిపించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూమన మతాన్ని -సాంప్రదాయాలను మ నం ఆచరిస్తూనే - పర మతాలను గౌరవించడం భార తీయ సాంప్రదాయంఅని తెలిపారు. ఇటువంటి విద్వే ష వ్యాఖ్యలను - అవమానపరిచే విధంగా చేసే వ్యా ఖ్యలను ఎవరు కూడా సమర్థించకూడదు - ప్రోత్స హించకూడదన్నారుమహమ్మద్ ప్రవక్త పై నూపూర్ శర్మ - నవీన్ జిందాల్ చేసిన వ్యాఖ్యలను దేశంలోని హిందువులు కూడా ఖండించారన్నారు

## రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె



నందిగామ జూలై 20 ప్రజాపాలన ప్రతినిధి: మున్సి పల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నందిగామ శానిటరీ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా నందిగామ మండలం సిఐటియు కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూపెండింగ్లో ఉన్న 6 నేలలు హెల్త్ అలవెన్స్ విడుదల చేయాలనిమే నెల జీతాలు వెంటనే విడుదల చేయాలనికార్మి కులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి, రిటైర్మెం ట్ బెనిఫిట్స్ కల్పించాలనిఈ సమస్యలు ఈ నెల లో పు పరిష్కరించకపోతే జూలై 1 తర్వాత సమ్మె చేస్తా మని తెలియజేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సైదా, కమిటీ సభ్య లు మాణి క్యం, పుల్లయ్య, నతానియేలు, బేబీ, దేవ సహాయం కార్మికులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద నిరసన ర్యాలీ చేపట్టినమాజీ శాసనసభ్యురాలు తంగిరాలసౌమ్య



వీరులపాడుజూన్20ప్రజాపాలనప్రతినిధి: ఈ క్రాఫ్ న మోదులో జరిగిన అవకతవకల వలన పంట భీమా రాని రైతులను ఆదుకోవాలని వీరులపాడు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, తహసీల్దార్ వారి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేసి మండల వ్య వసాయ అధికారికి, తహసిల్దార్ కార్యాలయంలో స్థా నిక తేదేపా నేతలతో కలిసిమాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యవినతి పత్రం అందజేశారు ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూరెవెన్యూ అధికారులు అగ్రికల్చర్ అధికారులు సమన్వయంతో కలిసి చేయాల్సిన పని వైసీపీ నాయకులు చేస్తున్నార న్నారువిఏఏ లు వాలంటీర్లు ఇచ్చిన జాబితా అగ్రి క ల్చర్ ఆఫీసుకు పంపుతున్నారన్నారునష్టపోయిన ని జమైన రైతుకు పంటనష్ట పరిహారం అందేవరకు తె లుగుదేశం పార్టీ రైతుల తరపున పోరాటం చేస్తామ న్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 21, జూన్ 2022

# ‘అగ్ని’లో నిగ్గుతేలిన నిజాలు

‘అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని’... ఇది ‘సిరి వెన్నెల’ రాసిన గేయంలో ఒక పంక్తి. అగ్గి తోటి కడిగితే అది పునీతమవుతుందని మన విశ్వాసం. నిఖార్సయిన నిజాన్ని గురించి చెప్పడానికి నిప్పును ఉపమానంగా తెచ్చుకోవడం మన అలవాటు. అగ్నిపరీక్షలో పాసైతే పవిత్రత అనే సర్టిఫికెట్ ఆటో మేటిక్‌గా లభిస్తుంది.ఇది మన సాంస్కృతిక భావజాలంలో ఊడలు దిగిన విశ్వాసం. సైనిక దళాల్లో నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘అగ్నిపథ్’ కూడా సమాజ వాస్తవికతలపై ఒక అగ్నిపరీక్షగా పనిచేసింది. ఈ విధానానికి వ్యతిరేకంగా చెలరేగిన దావానలం యథార్థాల ముసుగుల్ని దహించి, నగ్నంగా నిలబెట్టింది.ఈ దేశంలోని లక్షలాదిమంది యువకులు సైన్యంలో చేరడానికి చకోర పక్షుల్లా నిరీక్షిస్తున్నారనేది ఒక వాస్తవం. ఎదురు చూపులు ఉపాధి కోసమా? దేశభక్తి ప్రపూరితమా అన్నది ఇక్కడ అప్రస్తుతం. నిరుద్యోగం పెనుభూతమై పీడిస్తున్న దేశంలో ఉపాధి ఆరాటమే తొలి కారణం కావచ్చు. దానికి దేశభక్తి కూడా జతకూడి ఉండవచ్చు. కారణమేదైనా సుమారు లక్షా డెబ్బయ్ ఐదు వేలమంది యువకులు ఏడాది కిందనే ఫిజికల్ టెస్టులూ, మెడికల్ టెస్టులూ గట్టెక్కి ఉన్నారు. నెలల తరబడి శిక్షణ తీసుకుని గురిపెట్టి విడిచిన బాణాల్లా పరుగులు తీసి పరీక్షలు పాసయ్యారు. ఇంకొక్క పరీక్ష. రాత పరీక్ష. అది పూర్తయితే ఇక సైన్యంలో చేరడమే! ఆలివ్ గ్రీన్ యూనిఫామ్‌లో తమను తాము ఎన్నిసార్లు ఊహించుకున్నారో! కరాన మర తుపాకీ... శిరాన ఉక్కుటోపీతో సరిహద్దుల్లో పహారా కాస్తున్నట్టు ఎన్ని కలలు కన్నారో! దూరంగా, సొంత ఊరిలో ఉన్న తల్లి దండ్రులకు నెలనెలా జీతం డబ్బులు పంపి అండగా నిలబడ బోతున్నామని ఎంత సంబరపడ్డారో! జస్ట్... ఒక్క పరీక్ష!!అధికారులు చెబుతున్నట్టు కరోనా కారణంగానే అది వాయిదా పడుతూ వస్తున్నదని సర్దిచెప్పుకున్నారు. నేడో రేపో ఆ పరీక్ష పూర్తవబోతున్నదని ఎదురుచూస్తున్నారు. సైనిక బలగాల నియామకానికి పాత పద్ధతిని రద్దుచేస్తూ సరికొత్తగా ‘అగ్నిపథ్’ అనే పథకాన్ని ప్రవేశపెడుతున్నట్టు ప్రకటన వెలువడగానే హతాశులయ్యారు. ఎదురుచూస్తున్న కొలువు ఎగిరిపోయింది.నోటి దగ్గర ముద్ద నేల రాలింది. ‘కొత్తగా వచ్చే కొలువులు నాలుగేళ్లు మాత్రమే’ అని చెప్పడంతో వారి కలలన్నీ కరిగి పోయాయి. ఒక్కసారిగా లక్షా డెబ్బైఐదు వేల గుండెలు పగిలిన శబ్దానికి త్రీగోర్జెస్ డ్యామ్ బద్దలైనంత విధ్వంసం దేశమంతటా ప్రవహించింది. ఈ విధ్వంసంలో కొన్ని ప్రతిపక్షాల పాత్ర ఉన్న దని కేంద్రం ఆరోపిస్తున్నది. ప్రజల్లో అసంతృప్తి ఉన్న ప్పుడు ప్రతిపక్షం ఆజ్యం పోయడం సహజమే!ప్రభుత్వం చెబుతున్నట్టు సైనిక బలాల నియామకాల హేతుబద్ధీకరణ చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశమే. ఇందుకు పైకి చెబుతున్న కారణాలు ఎన్ని వున్నా ప్రధానమైన అంతర్గత కారణం పెన్షన్ భారం. రక్షణ రంగంలో ఇప్పటికే 32 లక్షలమంది పెన్షనర్లు ఉన్నారు. రక్షణ శాఖ మొత్తం వార్షిక బడ్జెట్‌లో పెన్షన్‌ల వాటా 26 శాతానికి చేరుకున్నది. ఏటా యాభై వేలమంది పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో ఈ శాతం ఏటా పెరుగుతూనే ఉంటుంది. అమెరికా రక్షణ బడ్జెట్‌లో పెన్షన్ల వాటా 10 శాతమే. యూ.కే.లో అది 14 శాతం. సైనిక బలగాలకోసం ఖర్చుచేసే పెన్షన్‌ను భారంగా భావించే దేశంలో ఒక్కసారి ఎమ్మెల్యేగానో, ఎంపీగానో ఎన్నికైన వారికి జీవితాంతం ఇచ్చే పెన్షన్‌ను ఎలా సమర్థించగలుగుతారు? ఈ ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. అందుకే ప్రభుత్వం ఇతర కారణాలను చెబుతున్నది. ‘అగ్నిపథ్’ కింద నియమించేవారిలో నాలుగో వంతు మందిని 15 ఏళ్ల సర్వీస్ వరకు కొనసాగిస్తామనీ, మిగిలిన వారికి స్వయంఉపాధికి దోహదపడే ఆర్థిక సహకారాన్ని అందజేస్తామనీ చెబుతున్నది.ఈ పద్ధతి ప్రపంచంలోని చాలా దేశాల్లో అమల్లో ఉన్నదని ఉదాహరణలిస్తున్నది. ఏదైనా ఒక రంగంలో సమూల మార్పు లకు సిద్ధపడినప్పుడు అందుకు సంబంధిత ప్రజానీకాన్ని ముందుగానే సిద్ధం చేయడం అవసరమని ఈ వివాదం మరో సారి చాటి చెప్పింది. వ్యవసాయ చట్టాల సందర్భంలోనూ, ఇప్పుడు రక్షణ శాఖ నియామకాల హేతుబద్ధీకరణలోనూ ప్రభుత్వం తొందరపాటుగానే వ్యవహరించింది. ఈ పథకంలోని గుణదోషాల అంశాన్ని పక్కనపెట్టి పరిశీ లిస్తే... మన విద్యావ్యవస్థలోని లోపాలనూ, నిరుద్యోగ సమస్య తీవ్రతనూ ఈ సందర్భం ఎత్తిచూపింది. విద్యావ్యవస్థలోని నాణ్యతా ప్రమాణాల క్షీణత, నైపుణ్య లేమి యువతరానికి శాపంగా పరిణమిస్తున్న వైనానికి అద్దం పట్టింది. దేశంలో ఏటా 24 లక్షలమంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు బయటకు వస్తు న్నారు. వారిలో 10 లక్షల మందికే క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ద్వారానో, ఇతర మార్గాల ద్వారానో చదువుకు తగిన ఉద్యోగాలు లభిస్తున్నాయి.మిగిలిన వారిలో సగం మంది అతికష్టం మీద చదువుతో సంబంధం లేని దిగువశ్రేణి ఉద్యో గాల్లో సర్దుకోగలుగుతున్నారు. సుమారు ఆరేడు లక్షలమంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు ప్రతియేటా రోడ్డు మీద మిగిలి పోతున్నారు. నాన్%--%ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారిలో ఇంగ్లిష్ నైపుణ్యం, సాఫ్ట్ స్కిల్స్ ఉన్న కొంతమంది మాత్రమే మెరుగైన ఉద్యోగాలు పొందగలుగుతున్నారు. మిగిలిన వారంతా తమ సోదర ఇంజనీరింగ్ సేన లతో కలిసి ఒక రిజర్వు నిరుద్యోగ ఫోర్స్‌గా ఉండిపోతున్నారు. ఆర్థిక పరిస్థితి బాగా ఉండి జీడీపీ వృద్ధిరేటును నమోదు చేస్తున్న పరిస్థితుల్లో ఏదో ఒక ఉపాధి వీరికి లభిస్తున్నది. లేదంటే అన్యాయమైన పరిస్థితుల్లో ఉండిపోతున్నారు. నైపుణ్యాల క్షీణతతోపాటు విద్యారంగాన్ని వేధిస్తున్న మరో సమస్య... డ్రాపవుట్లు. ప్రభుత్వ విద్యాసంస్థల్లోని సౌకర్యాల లేమి, ఆర్థిక పరిస్థితుల వలన ప్రైవేట్ చదువు కొనలేని పరిస్థితి. ప్రోత్సాహం లేకపోవడం ఈ డ్రాపవుట్లకు కారణంగా కని పిస్తున్నది. ఫలితంగా ఉన్నత విద్యాప్రస్థానంలో టెన్త్, ఇంటర్ మజిలీల దగ్గరే చాలామంది మిగిలిపోతున్నారు.వీళ్లంతా నిరుద్యోగ రిజర్వు ఫోర్సే! దినసరి కూలీపై దొరికే లేబర్ పనులే వీరికి దిక్కు. వీళ్ల క్వాలిఫికేషన్‌కు తగిన ప్రభుత్వ ఉద్యోగాల ప్రకటనలు వచ్చినప్పుడు మెరుగైన జీతం, జీవితం కోసం పోటీపడుతున్నారు. సైనికోద్యోగాలు కూడా అందులో ఒక భాగం.ఆర్థిక వృద్ధి నమోదవుతున్న ప్రాంతాల్లో డిగ్రీ, పీజీ నిరుద్యోగ పెద్దన్నల మాదిరిగానే టెన్త్, ఇంటర్ నిరుద్యోగ సేన కూడా ఏదో ఒక పనిలో కుదురుకుంటున్నది. ఆర్థిక వృద్ధి మందగమన స్థితిలో ఉన్న ప్రాంతాల్లో ఉపాధి లభించక నిస్పృహతో నిరుద్యోగ సేన రోడ్డెక్కుతున్నది.ఈ దేశాన్ని రానున్న కాలంలో నవజీవన బృందావనంగా తీర్చిదిద్దగల యువతరం రూపొందడానికి 4 కీలక అంశాలపై దృష్టి పెట్టవలసిన అవసరాన్ని ‘అగ్నిపథ్’ సందర్భం గుర్తు చేసింది. 1. ఆర్థిక వ్యవస్థను వృద్ధి గమనంలో నిలపడం, 2. రిజర్వు నిరుద్యోగసేనల సమస్య పరిష్కారం, 3. విద్యారంగంలో ప్రమాణాలు, నైపుణ్యాల పెంపుదల, 4. డ్రాపవుట్లు లేకుండా చేయడం.ఈ అంశాల ప్రాధాన్యాన్ని తొలిదశలోనే గుర్తించి అందుకు తగిన ప్రణాళికలను రచించిన ఒకే ఒక్క రాజకీయ నేత ఏపీ సీఎం జగన్. ఇది వైఎస్సార్‌సీపీ చెప్పుకుం టున్న ఘనత కాదు. ఏపీ ప్రభుత్వం చాటింపు చేసుకుంటున్న విషయం కూడా కాదు. స్వతంత్ర ఏజెన్సీలు, కేంద్ర ప్రభుత్వ సంస్థల గణాంకాలు ఘంటాపథంగా చెబుతున్న అక్షర సత్యాలు.సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎమ్ ఐఈ) నివేదిక ప్రకారం జాతీయ నిరుద్యోగితా రేటు 7.8 శాతం. ఆంధ్రప్రదేశ్‌లో అది 4.4. శాతం మాత్రమే! ఎల్లో మీడియా నిత్యం బ్యాండు మేళం మోగిస్తూ స్వర్ణయుగంగా కీర్తించే చంద్ర బాబు హయాం చివరిరోజు నాటికి నిరుద్యోగితా రేటు 5.2 శాతం. ఆ తర్వాత కోవిడ్ కారణంగా దేశమంతటా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది.

# సంఘీభావమే పరాయీకరణకు మందు



మనిషి క్రమంగా మనిషితనానికి దూరమై మాయమవుతున్నాడు. ఆధునిక పెట్టుబడిదారీ ఉత్పాదక వ్యవస్థలో అతడు ఒక మహాయంత్రంలో చిన్న ‘మర’ లాంటి పాత్రను పోషిస్తున్నాడు. ఈ క్రమంలో సృజనాత్మకతను కోల్పోయి వస్తూత్పత్తి యంత్రంగా మిగిలిపోతున్నాడు. తాను తయారుచేసే వస్తువు పట్ల సంతృప్తి పొందలేకపోతున్నాడు. ఇలా మొత్తంగా పరాయీకరణకు గురై... మనిషి సొంత గుర్తింపు రద్దు అవుతున్న స్థితిలో, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి అవసరం ఉన్నా లేకున్నా... వస్తువులను కొంటూ పోతున్నాడు. ఈ వస్తు వినిమయంలోనే ఆనందాన్ని వెదుక్కొంటున్నాడు. తద్వారా వస్తువులే మానవ సంబంధాలను నిర్ణయించే స్థితి ఏర్పడుతోంది. అందుకే సముదాయాల నడుమ అర్థవంతమైన సంఘీభావాన్ని నిర్మించడమే ఇప్పుడు కావలసింది. పెట్టుబడిదారీ విధానాన్ని సునిశిత విమర్శకు గురి చేసే కార్ల్‌మార్క్స్ నేటికీ తన ప్రాసంగికత కోల్పోలేదు. పెట్టుబడిదారీ విధానంలో తీవ్రమైన ఆర్థిక అసమానతలు పెరిగిపోతాయనీ, అలాగే వేతన శ్రామికుని పరాయీ కరణ జరిగే విధానాన్నీ మార్క్స్ పేర్కొన్నాడు. తన తొలి రచనలలో– మనిషి తన పట్ల, తన చుట్టూ ఉన్న ప్రకృతి పట్ల ఎరుక ఉన్న జీవిగా (స్పీసీస్–బీయింగ్) ఒక రకమైన పరాయీ కరణకు గురవ్వడాన్ని ప్రస్తావించాడు. తరువాతి కాలపు రచనలలో ఆయన ఎక్కువగా ఈ పరాయీకరణకు కారణమైన వ్యవస్థీకృత సాంకేతిక అంశాల మీద చూపు నిలిపాడు. పెట్టుబడిదారీ ఉత్పత్తి పద్ధతిలో శ్రామికులు సాధా రణంగా తాము చేసే వస్తు ఉత్పత్తితో ముడి పడి ఉండే సంతృప్తినీ, ఉత్పత్తి అయిన వస్తువుతో తమకు జోడై ఉండే గుర్తింపునూ ఎట్లా కోల్పోతారో వివరించే యత్నం చేశాడు.శ్రమ విభజన ప్రధానంగా ఉండే పెట్టుబడిదారీ ఉత్పత్తి పద్ధతిలో ఉత్పత్తి సామర్థ్యానికి ఇచ్చే ప్రాధాన్యం వల్ల శ్రామికులు వస్తూత్పత్తిలోని ఏదో ఒక అంశానికే పరిమితమై ఆ పనిని మాత్రమే గానుగెద్దులా చేసే యంత్రంలా మారి పోతారనీ, ఈ క్రమంలో తమ సాధారణ మానవ సున్నితత్వాలనూ, ఉత్పత్తితో ఉండే గుర్తింపునూ కోల్పోతారనీ మార్క్స్ వివరిస్తాడు. ఈ రకమైన పరాయీకరణ వలన శ్రామికులకు తాముచేస్తున్న పనులతో మమేకత్వం ఉండదు. ఈ అంశాన్నే సమకాలిక మానవ శాస్త్రవేత్త డేవిడ్ గ్రాబార్, పెట్టుబడిదారీ యుగంలో ‘పనికిమాలిన ఉద్యోగాలు’ (బుల్‌షిట్ జాబ్స్) ఉన్నాయని ప్రతిపాదించాడు. పనికిమాలిన నౌకరీ అంటే ఏమిటో వివరిస్తూ గ్రాబార్ అవి వేతన శ్రామి కులకు ఏమాత్రం తృప్తిని ఇవ్వనివీ, అర్థరహితమైనవీ అంటాడు.ఇంకా చెప్పాలంటే శ్రామికులు చేస్తున్న పనులు వారి సొంత విలువను ఏ తీరులోనూ పెంచేవి కావనీ అంటాడు. అర్థరహితం, విలువలేని పనులు రాను రానూ అనేక రంగాలలోకి విస్తరిస్తున్నాయనిపిస్తుంది. పెచ్చుపెరిగిపోతున్న ఆటోమేషన్, కృత్రిమ మేధకు లభిస్తున్న ప్రాధాన్యం చూస్తే రాబోయే కాలంలో ఈ పరిస్థితి తీవ్రం అయ్యేటట్టు కనిపిస్తోంది. ఈ స్థితి తీవ్ర మానవ అసంతృప్తికి కారణం అవుతోంది. చేసిన పని నుండి మనం పొందే తృప్తి ఎందుకు మనకు అందకుండా పోతుంది? మనం ఒక మహా ప్రక్రియ (యంత్రం)లో ప్రాధా న్యంలేని చిన్న పని చేసే ‘మర’ స్థాయికి కుదించబడటమే దీనికి కారణం అని చెప్పుకోవచ్చు. ఉత్పత్తి ప్రక్రియలో ఒక సహజమైన ఉత్సాహ శక్తి ఉబికి రావడం మరుగున పడిపోయి... వాటి స్థానంలో ఆర్థిక, గణిత, అల్గారిథమ్స్‌లకు ప్రాధాన్యం వచ్చింది. చరిత్రకారుడు యువల్ నోవా హారారీ ఇరవై ఒకటవ శతాబ్దిలో అత్యంత ప్రధానమైన పదం కంప్యూటర్ ఆధార గణన లేక ‘అల్గారిథమ్స్’ అంటాడు. ఈ మారిన పని పరిస్థితులను జాగ్రత్తగా గమనించిన అభివృద్ధి అర్థ శాస్త్రవేత్త గై స్టాండింగ్... ‘ప్రికారియట్’(అసురక్షిత లేక అస్థిర కార్మి కులు) తప్పని పరిస్థితులు అన్న భావన తీసుకువచ్చారు. ఈ భావన ప్రకారం పర్మనెంటు నౌకరీలు తగ్గిపోతూ... కాసింత ఉద్యోగ భద్రత, పెన్షన్ సౌకర్యం, ఆరోగ్య రక్షణ వంటివి పూర్తిగా కనుమరుగైపోయి స్వల్పకాల కాంట్రాక్టులు, తాత్కాలిక ఉద్యోగాలు పెరుగుతున్నాయి. ఈ రకమైన నూతన శ్రామికులను ‘ప్రికారియట్’ అంటున్నాడాయన. సమకాలిక పెట్టుబడిదారీ ఉత్పత్తి వ్యవస్థలో కొత్త పని ప్రపంచాలు వీరితో నిండిపోతున్నాయని అంటున్నాడు. మన కాలంలో పని... అర్థరాహిత్యానికీ, అభద్రతకూ ఏకకాలంలో దారితీస్తోంది. గై స్టాండింగ్, మార్టిన్ గ్రాబర్ వంటి సామాజిక పరిశీలకులు ఈ రకమైన పనికిమాలిన పనులకు, దారుణమైన అభద్రత గల పని పరిస్థితులకు సార్వత్రిక కనీస ఆదాయం (యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్) ఒక పరిష్కారంగా చూస్తున్నారు. అయితే పని లేదా శ్రమ లక్ష్యం కేవలం ఆదాయ సంపాదన మాత్రమే కాదు. అది పని చేస్తున్న వారికి ఆత్మతృప్తినీ, పరిపూర్తి అనుభూతినీ ఇవ్వడం కూడా ప్రధానం అన్న అమర్త్య సేన్ చెప్పిన ఒక విషయాన్ని కూడా ఇక్కడ మనం గుర్తు పెట్టుకోవాలి. ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థలో ఇట్లా మనిషి సొంత గుర్తింపు రద్దు అవుతున్న స్థితిలో, మనిషి కొనుగోలుదారుగా మారి... కోల్పోయిన వ్యక్తిత్వాన్ని తన కప్పిపుచ్చుకునే కొనుగోలుదారీతనంతో భర్తీ చేసుకునే కంపెన్సేటరీ కన్స్యూమరిజమ్‌లోకి మారిపోతున్నాడు. అలా మారి ‘తాము బాగున్నాం’ అనేదానికి గుర్తుగా వస్తువులు కొను క్కోవాలి అనే ‘కొనుగోలుదారీ’ అవస్థలోకి జారుకుంటున్నాడని ప్రముఖ మార్క్సిస్ట్ భూగోళ విజ్ఞాని డేవిడ్ హార్వే విశ్లేషిస్తున్నారు. ఇటువంటి కొనుగోలుదారీతనానికి నెట్‌ఫ్లిక్స్‌ను ఉదాహరణగా చూపుతున్నాడు. ఈ రకమైన వస్తువులు మీటనొక్కడం ద్వారా అనేక మంది ఒకేసారి వాడుకునే లక్షణం కలిగి ఉన్నవి. కళ్ళు జిగేల్మనే మాల్స్‌లో షాపింగ్ అనుభూతి ఒక కొత్త లోకంలోకి పోయిన అనుభూతిని ఇస్తుంది. ఆ విధంగా మానవ జీవితాలను వస్తువులు ఆక్రమించేస్తున్నాయి.మనుషులు తమ ఇంగితాల మీద, సున్నితత్వాల మీద నియంత్రణ కోల్పోతారని మార్క్స్ చాలాకాలం కిందనే ఊహించాడు. దాన్ని మనం ఇప్పుడు చూస్తూ ఉన్నాం. వస్తువులే మానవ సంబంధాలను నిర్ణయించే స్థితి ఏర్పడుతుంది. వస్తువులకు ఉండే మారకపు విలువనే వస్తువు ఉపయోగ విలువను నిర్ణయిస్తుంది. ఈ స్థితినే ఆయన ‘వస్తు వ్యామోహ సంస్కృతి’ అన్నాడు. ఈ పరిస్థితే దుస్సహమైన పని పరిస్థితులను, పనికిమాలిన ఉద్యోగాలను పుట్టించి మనుషులలో తీవ్రమైన పరాయీకరణకు దారితీస్తుందనీ అన్నాడు. ఆ మాటలు ఇప్పుడు నిజమవుతున్నాయి. ఈ ఆధునిక పరాయీకరణ పరిస్థితులు కేవలం ఆర్థిక రంగానికి అంటే మార్కెట్‌కు మాత్రమే పరిమితమై ఉండవు. అవి సామాజిక, వ్యక్తిగత, రాజకీయ జీవితాలలోకి కూడా వ్యాపిస్తాయి. రాజ్య యంత్రమూ, దానికున్న సార్వభౌమాధికారమూ అది నియంత్రించే ప్రాంతం మీదా, ప్రజల మీదా ఉండే అధికారం సందర్భంలోనూ ఈ పరాయీకరణ ప్రభావం కనిపిస్తుంది. ప్రజల నుండి పాలన పరాయీకరణకు గురి కావడం ఒక కీలక అంశం.పాలనాధికారం విపరీతంగా కేంద్రీకరించబడటం, పాలకులు తాము చాలా ప్రత్యేకం అనుకోవడం, సామాన్య ప్రజలను దూరం పెట్టడం ఈ పరాయీకరణ రూపాలే. ‘అరబ్ స్ప్రింగ్ ’ పోరాటాలూ, ‘ఆక్యుపై వాల్‌స్ట్రీట్’ పోరాటాలూ... పరాయీకరించబడిన సమూహాలు, జాతి రాజకీయ జీవ నంతో తిరిగి పెనవేసుకోవడానికి పడుతున్న ఆరాటానికి చిహ్నాలు! పాలనా యంత్రాంగం, ప్రతినిధులు... ప్రజారాశుల నుండి పూర్తిగా వేరుపడటం అనే పరాయీకరణ ప్రాతినిధ్య సంక్షోభానికి (క్రైసిస్ ఆఫ్ రిప్రెజెంటేషన్) దారి తీస్తున్నది. ప్రతినిధులను ప్రజలు నమ్మని స్థితి ఇది. ఒక రకంగా పైన పేర్కొన్న పోరాటాలు ఈ అవినీతికర స్థితికి వ్యతిరేకంగా ప్రజలు ప్రదర్శించే ఆగ్రహ వ్యక్తీకరణగా అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి వాతావరణంలో పరాయీకరణ వల్ల ప్రేరేపితం అయిన నిస్సార కొనుగోలుదారీతనానికీ, ప్రాతినిధ్య సంక్షోభం వల్ల పుట్టు కొస్తున్న, పరిమిత దృష్టి కలిగిన తమ వాటాకు మాత్రమే ప్రాధాన్య మిచ్చే ఉనికి రాజకీయ వాదులకూ మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవలసి ఉంది. తమ పరిధిని తీవ్రంగా పరిమితంగా ఉంచుకునే ఉనికి రాజకీయాలకూ, నిస్సార కొనుగోలుదారీ తత్వానికీ కారణం... మనిషి తన నుండీ, సముదాయం నుండీ పరాయీకరించబడటమే. ఈ స్థితిలో ఊహాశక్తితో అనేక (పీడిత) సముదాయాల నడుమ నాణ్యమైన, అర్థవంతమైన సంఘీభావాన్ని నిర్మించే వైపు చేసే గట్టి ప్రయత్నాలు మాత్రమే... పెట్టుబడిదారీ వ్యవస్థ మీద పోరును పదు నెక్కించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడగలవు.

# పిల్లలు చెప్పిన పేరెంట్స్ కథ

తమ తల్లిదండ్రుల పెళ్లిళ్ల గురించి రాసిన ఇద్దరు రచయితల గురించి మాత్రమే నాకు ఇటీవలి వరకూ తెలుసు. ఒకరు నిగెల్ నికల్సన్. ఈయన రాసిన ‘పోర్‌ట్రెయిట్ ఆఫ్ ఎ మ్యారేజ్’ పుస్తకం తన తండ్రి, రచయిత అయిన వీటా శాక్ విల్లే–వెస్ట్, హెరాల్డ్ నికల్సన్ మధ్య అస్థిరమైన, విశిష్టమైన సంబంధం గురించి చెబుతుంది. మరొకటి జరీర్ మసానీ రాసిన ‘అండ్ ఆల్ ఈజ్ సెడ్: మెమోయిర్ ఆఫ్ ఎ హౌమ్ డివైడెడ్’ అనే పుస్తకం. శత్రుత్వం, పిచ్చితనం, అవిశ్వాసం వంటి కారణాల వల్ల మినూ మసానీ తన భార్య శకుంతల నుంచి విడిపోయిన ఉదంతాన్ని ఇది తెలుపుతుంది. ఆ రోజుల్లో ఆమె ఇందిరా గాంధీ కాంగ్రెస్ (ఐ)లో చేరాలని భావించారు. కాగా మినూ మసానీ లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉండేవారు. వీరి ఉదంతం అప్పట్లో చాలా ఆసక్తి గొలిపింది.నేను ఇప్పుడే మూడో పుస్తకం కూడా చదివాను. దానిపేరు ‘సుమిత్ర అండ్ ఎనీస్ టేల్స్: అండ్ రెసిపీస్ ఫ్రమ్ ఎ కిచిడీ ఫ్యామిలీ’. ఇది సీమా చిస్తీ తల్లిదండ్రులు, అసాధారణమైందే అయినప్పటికీ వారి ప్రగాఢమైన ప్రేమ వివాహం గురించిన కథ. ఇది చాలా కొత్తగా, వైవిధ్యపూరితంగా ఉంది.నేను సీమా చిస్తీ వల్లే ఈ మూడో పుస్తకం చదివాను. ఆమె అప్పుడే కాలేజీ విద్య పూర్తి చేసి తన తొలి ఉద్యోగాన్ని నాతోనే ప్రారంభించింది. అందుకు ఈ పుస్తకం నా టేబుల్ వద్దకు వచ్చేసరికి దాన్ని తీసుకోకుండా ఉండలేకపోయాను. సుమిత్ర, ఎనీస్ వివాహం అసాధారణమైందని చెప్పాలి. ఆమె కన్నడిగ, హిందూ వ్యక్తి. అతడు ఉత్తరప్రదేశ్‌లోని దేవిరయా నుంచి వచ్చాడు. ముస్లిం. ఆమె అతడికంటే ఏడేళ్లు పెద్దది. ఇరు కుటుంబాల్లో ఎవరికీ చెప్పకుండానే పెళ్లాడారు. అదృష్టవశాత్తూ తర్వాత వారిని రెండు కుటుం బాలు సాదరంగా ఆహ్వానించాయనుకోండి!తమ కథను చెప్పడంలో, సీమ ఒక మార్మిక శైలిని స్వీకరించింది. కొన్నిసార్లు తన తల్లితండ్రులను మా అమ్మ అనీ, మా నాన్న అనీ రాసిందామె. కానీ చాలాసార్లు మాత్రం వారిని సుమిత్ర, ఎనీస్ అంటూ థర్డ్ పర్సన్ సింగ్యులర్ (ప్రథమ పురుష)లో రాసింది. నిజాయితీగా చెప్పాలంటే, ఇలాంటి హైబ్రిడ్ శైలిని మొదటిసారి చూశాను. ఇది చాలా ప్రభావశీలంగా ఉంది. న్యూఢిల్లీలోని కన్నాట్‌ప్లేస్‌లో మెయిన్ స్ట్రీమ్ పత్రికా కార్యాలయం బేస్‌మెంట్‌లో సుమిత్ర, ఎనీస్ కలిశారు. దట్ ఓల్డ్ స్టేపుల్, ద హౌస్‌హోల్డర్, దిస్, ఇన్ 1964 వంటి సినిమాలు చూస్తూ వారి మధ్య ప్రేమ వికసించిందని సీమ రాసింది. మరింత ఎక్కువగా తన గురించి తెలుసు కోవడానికి ఆమె ఎన్నటికీ విముఖత చూపదని ఎనీస్‌కి అది సంకేతంలా కనిపించిది. కేవలం స్నేహితులుగా మాత్రమే తాము ఉండాల్సిన అవసరం లేదని ఆ సంకేతం ఎనీస్‌కి సూచించింది. ఇది కాల పరీక్షకు నిలిచిన సందర్భం. అది ఫలించింది కూడా!తన తల్లితండ్రుల నేపథ్యం, జీవితం, వారి ప్రేమ గాథ గురించి సీమ చెబుతున్నప్పుడు అన్నీ వివరించి చెప్పలేని నిరాకరణ కనిపించింది. అలాంటి పరిస్థితి మీలో మరింత ఆకాంక్షను రేపుతుంది. సుమిత్ర, ఎనీస్ ఇద్దరూ ఎగువ తరగతి వారే. అత్యంత వేడిగా ఉంటూ మిత్రపూరితంగా లేని నగరంలో తమకంటూ ఒక గూడుకోసం, కనీస వనరుల కోసం ప్రయత్నిస్తూ తొలి తరం వలసవచ్చినవారి గురించిన కథ వీరిది.జీవించడానికి 1960లలో ఒక నివాసం కోసం వెతకటం అనేది ఇప్పుడు కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న దంపతులు ఎదుర్కొంటున్న సమస్యలాగే ఉంటుంది. ఒక సందర్భంలో లీజుపై సంతకం పెట్టిన తర్వాత ఎనీస్ అంటే అనీష్ (హిందువు) కాదని ఇంటి యజమానురాలికి అర్థమైపోయి ఆ లీజును వెనక్కు తీసుకుంది.పెళ్లయిన సంవత్సరానికి సీమ పుట్టింది. తన పేరును అలా పెట్టడం తనకు గమ్మత్తుగా ఉండిందని సీమ ఒప్పు కుంది. ఎనీస్ తల్లి నీలిరంగు ఉత్తరంలో బోలెడన్ని సూచనలు రాసి పంపింది. సుమిత్ర ఆ సూచనలను పాటిం చింది. తన భర్త ఇంటిపేరు పెట్టుకోవడానికి ఆమె స్వచ్ఛందంగా సిద్ధపడిపోయింది. నిఖా పట్ల సంతృప్తి చెందింది. కానీ ఆమె కూతురు విషయానికి వచ్చేసరికి సీమ అనే పేరు పెట్టడంలో కాస్త సందిగ్ధత ఏర్పడింది. సీమ అనే పేరు హిందూ, ముస్లిం రెండు మతాల పేరును స్ఫురించడంతో సరిగ్గా సరిపోయింది.అయితే తన పేరు గురించి సీమ పెద్దగా పట్టించు కోలేదు కానీ, సుమిత్ర–ఎనీస్ కథలో పేర్లకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ రెండు పేర్లకూ ఒకే అర్థం ఉంది. ఎనీస్ అంటే అరబిక్‌లో మంచి మిత్రులు అని అర్థం. సుమిత్ర అనే సంస్కృత పదానికీ అదే అర్థముంది. ఈ ఇద్దరికీ సంబంధించిన ఉమ్మడి లక్షణాల్లో పేర్లు కూడా కలిసిపోయాయి.ఈ పుస్తకంలో సగంపైగా తల్లి తన కుమార్తెకు ఎంపిక చేసే వంటకాల గురించే ఉంటుంది. అయితే ఆ కుమార్తెకు వాటిని చేసేంత సమయం ఉండదు. పైగా వాటిని ఆమె ఒప్పుకోదు. అవి సబ్‌టైటిల్‌ని మాత్రమే వివరిస్తాయి. కానీ అవి దేన్నో సూచిస్తాయి. ఆమె తల్లిదండ్రుల వివాహం ఇరుమతాల సంగమం, కలిపిన కిచిడీ లాంటిది. దీనికి మించి మెరుగ్గా నేను ఈ పుస్తకం గురించి వర్ణించలేను. తొలి నామవాచకం ఇరువురూ ఒక చెంతకు వచ్చి, ఒకే అస్తిత్వంగా మారిపోవడాన్ని సూచిస్తుంది. ఇక రెండోది ఒక కొత్త ఆనందకరమైన దాన్ని రూపొందించేందుకు వివిధ భాగాలను తెలివిగా, ఉద్దేశపూర్వకంగా కలపడాన్ని సూచిస్తుంది. మినూ, శకుంతల దంపతుల లాగా సుమిత్ర, ఎనీస్ పోరాడారా లేక వీటా, హెరాల్డ్ లాగా విభిన్న మార్గాలను అనుసరించారా అనేది నాకు తెలీదు. సీమ కథ అంతవరకూ తీసుకుపోలేదు. కానీ అది మంచిదే. తల్లితండ్రుల అసమ్మ తిని పిల్లలు ఏ మేరకు వెల్లడించవచ్చు అనే అంశంలో ఒక పరిమితి ఉంటుంది. సామరస్యపూర్వకమైన స్నేహం ఆహ్లాదకరమైన పఠనానికి తావిస్తుంది కదా!

# వ్యవసాయ అభివృద్ధికి సహకార, మార్కెటింగ్ రెండూ కీలకమే: ఉమారెడ్డి వెంకటేశ్వర్లు




గుంటూరు.జూన్ 20. (ప్రజా పాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ రంగ అభివృద్ధికి కీలకమైన సహకార శాఖ మార్కెటింగ్ శాఖలకు సలహాదారుని గా బత్తుల బ్రహ్మానంద రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి నియమించడం అభినందనీయమని శాసన మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జన చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన సాయంత్రం గుంటూరులోని రెవిన్యూ కళ్యాణమండపంలో మార్కెటింగ్ మరియు సహకారశాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డి గారి ఆత్మీయ అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ అభినందన సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మరియు ఏపీ మద్య విమోచన ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు, డొక్కా మాణిక్య వరప్రసాద్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మద్దాల గిరిధర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర రావు, మాజీ పార్లమెంటు సభ్యుడు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్, గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, డిప్యూటీ మేయర్ షేక్., షజిల, శర్వాణి రెడీ మిక్స్ అధినేత పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి లు పాల్గొని బత్తుల బ్రహ్మానందరెడ్డి గారిని ఘనంగా శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి తన వాగ్ధాటి పటిమతో ప్రజలలో రాజకీయం, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక విషయాలపై అవగాహన కల్పిస్తున్న బత్తుల బ్రహ్మానందరెడ్డి ని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మరియు ఏపీ మద్య విమోచన ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కొనియాడారు. రాష్ట్రంలో సహకార రంగం మరియు మార్కెటింగ్ రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించడానికి బత్తుల బ్రహ్మానందరెడ్డి కృషి ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభకు ముఖ్య అతిధిగా గా హాజరైనఉమారెడ్డి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ బత్తుల బ్రహ్మానందరెడ్డి నీతికీ, నిజాయతీ కీ నిస్వార్థ నిర్మొహమాట రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. వైయస్సార్సిపి పార్టీ ఆవిర్భవించక ముందే దేశంలో శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తిరుగులేని నాయకుడిగా ఎదుగుతారని గుర్తించిన మొట్టమొదటి వ్యక్తిగా అప్పటి నుండి ఇప్పటివరకు తూచా తప్పకుండా వైఎస్సార్సీపీ దశ నిర్దేశించే విధంగా మంచి కార్యకర్తగా, నాయకుడిగా రాష్ట్ర గుర్తింపు తెచ్చుకున్న నేతగా బత్తుల బ్రహ్మానందరెడ్డి లో ఎన్నో సద్గుణాలను మనము చూడవచ్చని, భవిష్యత్ తరాల రాజకీయ నాయకులకి బ్రహ్మానందరెడ్డి ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. శాసనమండలి సభ్యులు కె.ఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ వాగ్ధాన పటిమతో బత్తుల రెడ్డి ప్రజా నాయకుడిగా ఎన్టీఆర్ అన్నారు. నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు మాట్లాడుతూ నరసరావుపేట లోక్ సభ నియోజకవర్గ అభివృద్ధిలో బత్తుల బ్రహ్మానంద రెడ్డి కీలకపాత్ర పోషించారన్నారు. శాసనసభ్యులు మద్దాల గిరిధర్ ప్రసంగిస్తూ ఆదర్శ రాజకీయ నాయకుడిగా బత్తుల బ్రహ్మానందరెడ్డి ని గుర్తించి ముఖ్యమంత్రి రాష్ట్ర సలహా దారునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకరరావు ప్రసంగిస్తూ దళిత గిరిజన బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బత్తుల బ్రహ్మానందరెడ్డి అనుభవాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు, జన చైతన్య వేదిక కార్యకర్తలు పాల్గొన్నారు. సన్మాన గ్రహీత బత్తుల బ్రహ్మానందరెడ్డి స్పందిస్తూ వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని నమ్ముకున్న వాళ్ళు ఏ రోజు దగా పడరు అనడానికి ఉదాహరణ నేనే అంటూ వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో తాను ఒక సైనికుడిగా తీసుకోవడం తనకు ఎంతో గర్వకారణంగా భావిస్తున్నానుఅని సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ రంగ అభివృద్ధికి నా జీవితమంతా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రసంగం అనంతరం బ్రహ్మానంద రెడ్డి అభిమానులు, అనుచరులు ఆయనను ఘనంగా సత్కరించారు.

## కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించిన బీసీ సంక్షేమ సంఘం



మచిలీపట్నం కలెక్టరేట్ : జూన్ 20, ప్రజాపాలన :మచిలీపట్నం సోమవారం జిల్లా ఆస్పత్రిలో ఉన్న అత్యాధునిక పరికరాలను పేద రోగుల సౌకర్యార్థం అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ కు, బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం స్పందన లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ పేద రోగులకు సేవలందించే నిమిత్తం జిల్లా ఆస్పత్రికి అత్యాధునిక పరికరాలు మంజూరయి చాలా కాలమైందన్నారు సుమారు కోటి రూపాయల విలువైన 2డి ఎకో, ఎండోస్కోపి, కొలనోస్కోపి, వంటి పరికరాలను మూలకు చేర్చి ప్రజాధనం వృధా చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఎం. ఆర్. ఐ స్కాన్ పరికరంతో రోగులకు పూర్తి స్థాయిలో సేవలు అందించడంలో ఆస్పత్రి సిబ్బంది విఫలమయ్యారని పేర్కొన్నారు. సంబంధిత అంశంపైన గతంలో పలుమార్లు కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన ఆవేదన చెందారు. కాబట్టి పేద రోగులకు అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి తేవాలని,ప్రజాధనం వృధా కాకుండా చేయాలని కోరుతూ ప్రస్తుత కలెక్టర్ కు బీ.సీ సంక్షేమ సంఘం తరపున వినతి పత్రం సమర్పించడం జరిగిందని శేకుబోయిన తెలిపారు. ఈ కార్యక్రమంలో మురాల వెంకటేశ్వరరావు, జోగి శివ, ధనికొండ చిన్ని, జన్ను గోవింద్, పుట్టి రాజశేఖర్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## మినీ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలి

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు




చందోలు (పిట్టలవానిపాలెం – ప్రజాపాలన) : పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలులోని మెయిన్ సెంటర్ తర్వాత బండ్లమ్మ గుడి ఆలయం వద్ద ఉన్న మరో మినీ బస్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులు అపక పోవడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చందోలు గ్రామానికి చెందిన దాదాపు 200 నుంచి 300 మంది ప్రయాణికులు, విద్యార్థులు రోజు పొన్నూరు, గుంటూరు ఇటు కర్లపాలెం, బాపట్ల, చీరాల పట్టణాలకు వెళుతూ వస్తుంటారు. రేపల్లె, పొన్నూరు, బాపట్ల డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు చందోలు సెంటర్ లోనే బస్సులు ఆపి బండ్లమ్మ గుడి వద్ద ఉన్న బస్ స్టాప్ వద్ద బస్సులు ఆపక పోవడం వలన ప్రయాణికులు ఎటు వెళ్లలేని పరిస్థితిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి చందోలు మీదుగా వచ్చే ఆర్టీసీ బస్సులను మినీ స్టాప్ ల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రూ.62.67 కోట్లతో రహదారుల అభివృద్ధి



భీమవరం, జూన్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) పశ్చిమగోదావరి జిల్లాలో రూ. 62.67 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని రహదారులు, భవనాలశాఖ జిల్లాలోని రోడ్ల నిర్మాణాలపై ఏర్పాటుచేసిన నాడు – నేడు ఫోటో ప్రదర్శనను కలెక్టరు తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో 10 రాష్ట్ర రహదారులు, 17 జిల్లా ప్రధాన రహదారులకు సంబంధించి సుమారు 117.089 కిలోమీటర్ల మేర రోడ్ల అభివృద్ధికి రూ 62.67 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటివరకు 9 రాష్ట్ర రహదారులు, 11 జిల్లా ప్రధాన రహదారుల రోడ్లు పనులు పూర్తిచేయడం జరిగిందని మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తిచేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లాలోని 77 జిల్లా ప్రధాన రహదారులు, 19 రాష్ట్ర రహదారులకు సంబంధించి 476.516 కిలోమీటర్లు ప్రత్యేక మరమ్మతులు చేయడానికి రూ.300 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని కలెక్టరు వివరించారు. రహదారుల వెడల్పుకు సెంట్రల్ రోడ్డు నిధులతో 9 పనులను రూ.169 కోట్లతో, న్యూ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులు 7 పనులకు రూ.90 కోట్ల వ్యయంతో పనులు జరుగుతున్నాయని వీటిని త్వరితగతిన పూర్తిచేసి రోడ్లను అందుబాటులోకి తీసుకొస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి శాఖ ఎస్.ఈ యస్.లోకేశ్వరరావు, డిఈ పి.వి రామరాజు, జెఈ యం.యం శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు: పల్నాడు జిల్లా ఎస్ పి రవి శంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా . నరసరావుపేట.జూన్ 20.(ప్రజాపాలన ప్రతినిధి) :చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయములో నిర్వహించిన లిప్రజా సమస్యల పరిష్కార వేదిక – స్పందన కార్యక్రమములి లో పాల్గొన్న లిపల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . ఈ కార్యక్రమములో



ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి,సత్వరమే సదరు ఫిర్యాదులు పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించిన ఎస్పీ. ప్రజల యొక్క ఫిర్యాదులపై దృష్టి సారించి,వాటిని పరిష్కరించాలని, అవసరమైన చోట వెంటనే కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపిన ఎస్పీ. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతూ,భవిష్యత్తులో మరల అటువంటివి పునరావృత్తం కాకుండా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను అదేశించారు. స్పందనా కార్యక్రమమునకు వచ్చిన ప్రజలకు ఎస్పీ మరియు స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి.శ్రీనివాసరెడ్డి స్వయంగా భోజనాలు వడ్డించినారు. ఈ స్పందనా కార్యక్రమములో అదనపు(అడ్మిన్) ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## డి.బి.ఎస్ లో ఎక్స్ టసి పోస్టర్ ఆవిష్కరణ



కావలి జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి : విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని కావలి ఆర్డిఓ సీనా నాయక్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగే జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం కు సంబంధించిన పోస్టర్ను ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి జాతీయ స్థాయి పోటీ కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం వలన వారిలో సృజనాత్మకత పెరిగి నూతన ఆవిష్కరణ కు తోడ్పడుతుందని తెలియజేశారు. డి.బి.ఎస్ కళాశాల కార్యదర్శి డాక్టర్ దామిశెట్టి. బాల సురేష్ బాబు మాట్లాడుతూ కళాశాలలో జరిగే ఈ సాంకేతిక పోటీ కార్యక్రమంలో పత్ర సమర్పణ టెక్నికల్ క్విజ్, స్పాట్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నామని ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టీవీ రావు కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్ బాబు ట్రిపుల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి. సుజల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మరోసారి వైసీపీకి ఛాన్స్ ఇవ్వద్దు: డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట.జూన్ 20.(ప్రజాపాలన.ప్రతినిధి) :బిమరోసారి వైసీపీకి ఛాన్స్ ఇవ్వద్దని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా,చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట మండలం గురవాయపాలెం గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర లోని భాగంగా బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్క ఛాన్స్ వైసిపికి ఇచ్చి పన్నుల భారం మోస్తున్నామని,మరొక ఛాన్స్ ఇచ్చి జీవితాల పై అధిక భారాలు చేసుకోవద్దన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో పెరిగిన విద్యుత్,ఆర్టీసీ,పెట్రోల్,డీజిల్,గ్యాస్ నిత్యావసర ధరలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్,గ్రామ నాయకులు చుంద్రు వెంకటేశ్వర్లు, జాగర్లమూడి హనుమంతరావు,ఆలపాటి శ్రీనివాసరావు మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## న్యాయవాదులు నిరసన



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 20: ఐదు సంవత్సరాల ఎన్ రోల్ మెంట్ పూర్తి చేసుకున్న న్యాయవాదులపై రాష్ట్ర ప్రభుత్వం కమర్షియల్ పన్ను చెల్లించాలంటూ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ గుడివాడ పట్టణం కోర్టు భవనముల ముందు విధులు బహిష్కరించి న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా సరైన ప్రాక్టీస్ లేక ఇబ్బందుల్లో ఉన్న న్యాయవాదులు కమర్షియల్ టాక్స్ చెల్లించాలంటూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొట్టు సత్యనారాయణ ఖండించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల అనేక మంది న్యాయవాదులు పదివేలకు పైగా పన్ను చెల్లించాల్సి వస్తుందని, తమ ఇబ్బందులను గుర్తించి న్యాయవాదులకు పన్ను మినహాయింపు ఇవ్వాలని బార్ అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రమేష్ మనోహర్, న్యాయవాదులు సీతా మహాలక్ష్మి, కుటుంబరావు, సిహెచ్ వి రమణ, ప్రసాద్, ఇక్బాల్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిపథ్‌పై అనాలోచితంగా విమర్శలు గుప్పించడం దారుణం




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 20: గుడివాడ పట్టణం గౌరీ శంకరపురంలోని బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు సురే లక్ష్మీనారాయణ గాంధీ మీడియాతో మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్న కొన్ని పార్టీలు, దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేసే అగ్నిపథ్ ను సైతం అనాలోచితంగా విమర్శలు గుప్పించడం దారుణమని ఆయన మండిపడ్డారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన అనేక దేశాలు అగ్నిపథ్ విధానాలను ఇప్పటికీ విజయవంతంగా అమలు చేస్తున్నాయని గాంధీ అన్నారు. అనేక మంది మాజీ సైన్యాధికారులు, నిపుణులను సంప్రదించిన తర్వాతే ప్రభుత్వం అగ్నిపథ్ ను ప్రవేశపెట్టిందని గాంధీ స్పష్టం చేశారు.

## తెదేపా ఎన్నారై విభాగం సమావేశంలో పాల్గొన్న కొవ్వలి




నరసాపురం, జూన్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : అమెరికాలోని చార్లెట్ నగరంలో ఆదివారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ కమ్యూనిటీ సమావేశంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఎన్ఆర్ఐ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ప్రకాశం జిల్లా పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావుతో కలిసి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ విభాగాన్ని మరింత పటిష్టం చేయడం, రానున్న 2024 సాధారణ ఎన్నికలలో తెదేపా విజయం సాధించడానికి ఎన్నారై విభాగం సహకారం అందించడం తదితర విషయాలపై ఈ సమావేశంలో వారు చర్చించినట్లు కొవ్వలి రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర నాయుడు తెలిపారు.

# విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం: నూతన రాష్ట్ర అధ్యక్షులు గొౖరెపాటి ప్రభాకర్ విశ్వకర్మ





చీరాల, జూన్ 20, ప్రజాపాలన : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమవే లక్ష్యంగా, వారి సమస్యల పరి ష్కారమే ధ్యేయంగా, అంకితభావంతో కృషి చేస్తానని, నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉ ద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొౖరెపాటి ప్రభాకర్ విశ్వకర్మ స్పష్టం చేశారు.గుంటూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేశీయ విశ్వబ్రా హ్మణ సమాజ మంది రం వేదికగా, జరిగిన సంఘ ఏడవ కార్యవర్గ సమావేశంలో, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ భవిరి శంకర్ నాథ్ అధ్యక్షతన, సంఘ ప్రముఖులు అంగలకుదిటి నాగవీరభద్రాచారి, భవిరి రవి, ముళ్లపూడి రాజా, టి.రామకృష్ణారావు లు ఎన్ని కల అధికారులుగా వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా చీరాల వాసి గొౖరెపాటి ప్రభాకర్ విశ్వకర్మ, ప్రధాన కార్యదర్శిగా విశాఖపట్నం తాలాబత్తుల శ్రీనివాసరావు, కోశాధికారిగా విజయవాడకు చెందిన కోసూరి రాజశేఖర్, గౌరవ అధ్యక్షులుగా భవిరి శంకర్‌నాథ్, రావూరి లక్ష్మయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గా ఉద్యోగుల సమస్యల పరిష్కా రానికి, సంఘీయుల అభ్యున్నతికి, గొౖరెపాటి ప్రభాకర్ విశ్వకర్మ చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, ఉద్యోగుల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి, ఖచ్చితం గా అంకితభావంతో కృషి చేయగలి గిన వ్యక్తి ప్రభాకర్ విశ్వకర్మ అని, అటువంటి వ్యక్తి రాష్ట్ర అధ్యక్షునిగా సంఘాన్ని మరింత అభివృద్ధి పరచగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యుల వివరాలను వెల్లడిం చి, వారిని ఘనంగా సన్మానించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా సంఘానికి మరింత పేరు తెచ్చేవిధంగా, తన వంతు కృషి చేస్తానని, ఈ సందర్భంగా ప్రభాకర్ విశ్వకర్మ పేర్కొన్నారు. సంఘ ప్రముఖులు, సంఘీయులు అందరూ కూడా గర్వపడేలా, సంఘాన్ని తీర్చిదిద్దగలనన్న ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చారు. త్వరలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించి, పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ విశ్వకర్మ ప్రకటించారు. కార్యక్రమంలో వై.చెంచురామయ్య, ఏ. వేణు, కే.విజయభాస్కర్, కె. సన్యాసిరాజు, డాక్టర్ బండికట్ల.శిద్దు చిరంజీవాచారి, మేడపి ప్రసాద్, ఎం.రామకృష్ణ, బి.రవి తదితర సంఘ ప్రముఖు లు ,రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఆయా జిల్లాల నుండి వచ్చిన విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘ ప్రముఖులు, సంఘీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడమే జగన్ లక్ష్యం



పామ్రరు,ప్రజాపాలన ప్రతినిధి జూన్ 20:ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడవే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని కైలే అనిల్ కుమార్ అన్నారు. పమిడి ముక్కల మండలంలోని చోరగుడి గ్రామంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్ పి టి సి బాపులపాడు మండలం, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి మరియు పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి కూల్చివేత ముమ్మాటికీ బీసీల పై కక్ష సాధింపే: నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట. జూన్ 20.(ప్రజాపాలన ప్రతినిధి):ఒంగోలులో మహానాడు,అనకాపల్లి జిల్లా చోడవరంలో మినీ మహానాడుకు భారీగా జనాలు రావడంతో వైసీపీ ప్రభుత్వం ఓర్వలేక బీసీల పై కక్షసాధింపు చర్యలు చేపడుతుందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆరోపించారు.కేవలం రాజకీయ కక్షతోనే ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారన్నారు.నర్సీపట్నంలో అయ్యన్నపాత్రుడు ఇంటి పై దాడి నేపథ్యంలో సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డా.చదలవాడ మాట్లాడారు.ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్రలో టీడీపీకి పూర్వ వైభవం రావడంతో బీసీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు ఎదుగుదలను అడ్డుకోవాలనే దురాలోచనతోనే వైసీపీ ప్రభుత్వం ఇలా చేసిందన్నారు. ఆయన పై పోలీసులు అన్యాయంగా ఎన్నో అక్రమ కేసులు పెట్టారని అయినప్పటికీ అయ్యన్న భయపడకపోవడంతో అక్కసుతోనే కూల్చివేతలకు దిగుతున్నారని డా.చదలవాడ ఆరోపించారు.ఇంట్లో అయ్యన్న సతీమణి మాత్రమే ఉన్న సమయంలో ప్రభుత్వం,అధికారులు,పోలీసులు కుమ్మక్కై ఇంటి గోడను కూల్చేయడం అన్యాయమన్నారు.ప్రజాస్వామ్యం సమాజంలో ఎటువంటి అరాచక పోకడలు సరికాదన్నారు. టీడీపీకి ప్రజల్లో ఆదరణ పెరగడం,వైసీపీ పై ప్రజలు తిరుగుబాటు చేస్తుండడంతో అక్కసుతోనే ఇలా ప్రవర్తిస్తున్నారన్నారు.టీడీపీ అధికారంలోకి రాగానే వైసిపి చర్యలకు వడ్డీతో సహా చెల్లిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర హెచ్ ఆర్ డి డైరెక్టర్ వల్లెపు నాగేశ్వరరావు,రాష్ట్ర రైతు నాయకులు గొట్టిపాటి జనార్ధన్ బాబు,కడియం కోటి సుబ్బారావు,మాజీ కౌన్సిలర్లు కొలిపాక చంద్రశేఖర్,కొర్నెపాటి సంజీవరావు,బీసీ నాయకులు తిరుమలకొండ నరసింహారావు,మడక ప్రసాద్,బోస్,చల్లగుండ్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టార్గెట్... టీడీపీ...!

(మొదటి పేజీ తరువాయి)

ఎవరెవరితో మాట్లాడారన్నది పూర్తిగా తెలియనప్పటికీ చాలామంది నిరాకరించినట్లు తెలుస్తోంది. కోస్తాకు చెందిన ఒక బలమైన తెలుగుదేశం పార్టీ నేతతో కూడా మాట్లాడారని, ఆయన ఎటువంటి సమాధానం ఇవ్వలేదని సమాచారం. నిరాకరించినంతమాత్రాన ఈడీతో, సీబీఐతో వేధింపులకు పాల్పడటం మాత్రం సరైన రాజకీయం అనిపించుకోదంటూ బీజేపీపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.ఇప్పుడు జేసీ సోదరులపై దాడులు జరిగాయి.. రేపు ఎవరి నివాసంలోనే, కార్యాలయంలోనే మళ్లీ ఈడీ దాడులు జరుగుతాయో.. ఆ నేతలతో బీజేపీ నేతలు మాట్లాడినట్లుగా అర్థం చేసుకోవాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

## బంధు సందర్భంగా ఎవరైనా రోడ్ల మీదకు వస్తే కఠిన చర్యలు

### పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా .జూన్ 20.(ప్రజాపాలన.ప్రతినిధి) :బంధు సందర్భంగా ఎవరైనా రోడ్ల మీదికి వస్తే కఠిన చర్యలు తప్పవని పల్నాడు ఎస్ పి రవి శంకర్ రెడ్డి అన్నారు. సోమవారం లిఅగ్నిపథ్ పథకాన్ని వ్యతిరేకిస్తూ ఆర్మీ అభ్యర్థులు "భారత్ బంద్" కు పిలుపునిచ్చిన నేపథ్యంలోలి,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా లిజిల్లా వ్యాప్తంగా రైల్వే స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటులి చేసి పటిష్ట భద్రతా చర్యలను తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించిన లిపల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . లినరసరావుపేట పట్టణములోని రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించిలి,ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ బందుకు ఎలాంటి అనుమతి లేవని, బంద్ పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి కార్యకలాపాలకు పాల్పడవద్దని, ప్రజలను హెచ్చరించారు. బంద్ అని ఎవరైనా రోడ్డెక్కితే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి



భీమవరం, జూన్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) :క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి కోరారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో వేసవి క్రీడా శిక్షణశిబిరంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి క్రీడాకారులను పరిచయం చేసుకుని వారు ఏయే అంశాలలో రాణిస్తున్నారని అడిగి తెలుసుకుని వారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ భీమవరంతో పాటు అన్ని ప్రాంతాల్లో కూడా విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రాతినిధ్యం వహించాలని అన్నారు. అనంతరం జిల్లా క్రీడాశాఖ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా సామగ్రి, ప్రశంసాపత్రాలను కలెక్టరు అందజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వి. రమణ మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణాశిబిరాలు జిల్లాలో 31 క్యాంపులు నిర్వహించామని12 రకాల క్రీడలలో 1250 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని తమప్రతిమ చూపారని కలెక్టరుకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు జె వి మురళి, విద్యాశాఖ అధికారి ఆర్.వి రమణ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పి.సురేంద్రబాబు, ఫిజికల్ డైరెక్టర్లు బి జాన్సన్, ఐ రాజేంద్ర బాబు, సి హెచ్. సుందర్ కుమార్, యండి కూర్థోజ్, కె.సురేష్, యం. శివనాగరాజు, కె.చిరంజీవి, సి హెచ్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ వల్ల శారీరక మానసిక రుగ్మతలు దూరం: యోగ గురువు భవానీ



మచిలీపట్నం : జూన్ 20, ప్రజాపాలన :మచిలీపట్నం సోమవారం యోగసాధన వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తొలగిపోతాయని, అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు యోగ గురువు భవానీ . అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భం ఆమె మాట్లాడుతూ యోగా భారతదేశ సంప్రదాయం అని అన్నారు ఈరోజు ప్రపంచదేశాలన్నీ భారతదేశాని ఆదర్శంగా తీసుకొని యోగాన్ని అంతర్జాతీయంగా జూన్ 21న యోగ డే పాటిస్తున్నారు అని తెలిపారు ఈ యోగాలో ఉన్న అందమేమిట్టంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని,మానసిక శక్తిని ఇస్తోందని అన్నారు.అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగాఉన్నవారైన,లేనివారైన ఆసనాలు వెయ్యవచ్చు. సాధచేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుంది. యోగా అనేది రోగులకు, వృద్ధులకు మాత్రమే కాదు ప్రతి ఒక్కరికి నిత్యజీవితంలో యాంత్రిక జీవన విధానంలో అవసరమని అన్నారు. మనిషిని,మనసుని ధృఢంగా చేస్తుంది ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారిరిక క్రమము నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది అని అన్నారు యోగ మన జీవితంలోని అంతర్భాగమే కానీ అన్య భాగము కాదు అని ఇది పుట్టినదగర నుంచి చేస్తున్న ప్రక్రియే. పసిపిల్లలు వారికి తెలియకుండానే రోజు మోతంలో మకరాసనం, పవనముక్తసనం ఎన్నో సార్లు వేస్తూనే వుంటారు. యోగ అనేది ఒక్క విధానంలో ఒక్కొక్క రకంగా ఉంటుంది యోగా అనేది మహా సముద్రం అని వాటిలో కొన్ని రకాలైన క్రియా, సూర్య నమస్కారాలు , చంద్రనమస్కారాలు,ప్రాణాయామాలు ,ఆసనాలు ,ముద్రలు ,బంధాలు మొదలగు రకాల యోగాలు శరీరానికి కావలసిన ధృఢత్వం మానసిక ఉల్లాసం ఇస్తుంది అని అన్నారు యోగ యొక్క గొప్పతనం ప్రపంచ దేశాల ప్రజలు సైతం ఇది "మా జీవనవిధానం" అని చెప్పుకునే విధంగా భారతీయ సంస్కృతితో ముడిపడి ఉన్నది. యోగ ని ప్రభుత్వం దేశం ప్రజలకు గ్రామాస్థాయి ,మండలస్థాయి ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా చర్యలు చేపట్టాలి అన్నారు విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో ఎలిమెంటరీ స్థాయి నుంచి పీజీ స్థాయి వరకు యోగ ని పాఠ్యాంశంగా చేర్చాలి లని అన్నారు.అదేవిధం గా మంగళవారు ఉదయం పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ లో అంతర్జాతీయ యోగదినోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నారు యోగ సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పోలీసులు, విద్యార్యులు, యోగసాధకులు, ఉద్యోగులు పాల్గొననున్నారు

## అయ్యన్నకు మద్దతుగా విజయ్ వెన్నంటే ఉంటాం: రాకేష్ వర్మ



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి) :నర్సీపట్నంలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు కుటుంబంపై వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలును నిరశిస్తూ కొత్తపేట నియోజకవర్గం ఐటీడీపీ నేతలు రావులపాలెం టీడీపీ పార్టీ ఆఫీసులో నిరశన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిరంకుశ చర్యను నిరశిస్తూ రాష్ట్ర ఐ టీడీపీ అధ్యక్షులు చింతకాయల విజయ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా అమలాపురం పార్లమెంటు ఐ టీడీపీ ప్రధాన కార్యదర్శి రాకేష్ వర్మ ఆధ్వర్యంలో కొత్తపేట నియోజకవర్గ %ఱుణా% అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్ గారు, ప్రధాన కార్యదర్శి భావన శ్రీను,రావులపాలెం మండల అధ్యక్షులు చింత శ్రీ రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుసుమే సురేష్, ఆత్రేయపురం మండలం ప్రధాకార్యదర్శి మజ్జి తరుణ్, నియోజకవర్గ కార్యనిర్వహక కార్యదర్శి సాధనాల శివ కుమార్, మధు గౌడ్, ములగలేటి నాని తదితరులు సంఘీభావంగా నిరశన తెలిపారు.

## కొత్తపేట తహశీల్దార్ గారికి వినతిపత్రం అందజేసిన కొత్తపేట నియోజక వర్గం యువ శెట్టిబలిజ సంఘం



కొత్తపేట( ప్రజాపాలన ప్రతినిధి ) : ఈ రోజు కొత్తపేట నియోజకవర్గ యువ శెట్టిబలిజ సంఘం వారు గత కొద్ది రోజులు నుండి మీసేవ ఆన్లైన్ నందు శెట్టిబలిజ కుల ధృవీకరణ పత్రం కొరకు దరఖాస్తు చేసుకునేవారికి మీ సేవ నందు శెట్టి బలిజ క్యాస్ట్ ఆప్షన్ కనిపించడం లేదని విషయం సంఘం దృష్టికి రావడంతో కొత్తపేట నియోజకవర్గ యువ శెట్టిబలిజ సంఘం వారు ఈ రోజు కొత్తపేట మండల తహశీల్దార్ గారి దృష్టికి తీసుకెళ్ళారు.దాని వల్ల విద్యార్థులు,మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కోసం అప్లై చేసుకునే వారు ఇబ్బంది పడుతున్నారని కొత్తపేట మండల తహశీల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు.ఆయన ఈ విషయము గురించి స్పందిస్తు ఈ విషయాన్ని తనకూడా ఉన్నతిఅధికారులు దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలియజేసారు.మీసేవ లో తలెత్తిన సాంకేతిక లోపాన్ని తొందరలో సరి చేస్తారని తెలియజేశారు.గ్రామ సచివాలయం నందు రెవెన్యూ సర్వీస్ లో ఎటువంటి ఇబ్బందిలేదని కావున ఎవరైనా శెట్టిబలిజ కులస్తులు కుల ధృవీకరణ పత్రం కొరకు దరఖాస్తు చేసుకునే వారు గ్రామ సచివాలయం నందు అప్లై చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘ సభ్యులు బొక్కా ప్రసాద్,కదలి పార్థసారథి, ముషిని వెంకటరమణ,కముజు తాతాజీ,ఇళ్ల సురేష్,కముజు శ్రీను, రాయుడు కార్తిక్, దునబోయిన హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర శ్రేయస్సు, ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం: వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు



చీరాల, జూన్ 20, ప్రజాపాలన : ప్రజా సంక్షేమం, రాష్ట్ర శ్రేయస్సు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి లక్ష్యమని, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు.చీరాల మండలం కొత్తపాలెం సచివాలయం పరిధిలో నిర్వహించిన, గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, అనంతరం గ్రామంలో లబ్ధిదారులను కలిసి, గ్రామంలో సమస్యలను, చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్ గ్రామస్తులను అడిగి తెలుసు కున్నారు.ఈకార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఎంపీడీఓ సాంబశివరావు,ఏపీఎం సుబ్బారావు, పంచాయితీ సెక్రటరీ ,సచివాలయ సిబ్బంది, కావూరి బాలకోటిరెడ్డి, బక్కా శివప్రసాద్ రెడ్డి, ఏడుకొండల రెడ్డి,శ్రీనివాసరెడ్డి,మునిసిపల్ వైస్ ఛైర్మన్ జైసన్ బాబు,దేవరపల్లి బాబురావు,ఆసాది అంకాలరెడ్డి,బక్కా చిన అద్దంకి రెడ్డి , చీరాల ఆర్ బి కె ఛైర్మన్ రమణారెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ బోయిన కేశవులు, వేటపాలెం ఆర్ బి కె ఛైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, గోలి గంగాధర్ మురళి, దాసరి రామకృష్ణ ,చిలుకోటి శ్రీనివాసరావు ,మల్లి రామకృష్ణ ,మున్నంగి అరుణ్ ,ఎరిపిల్లి రమణ,గడ్డం శ్రీనివాసరావు ,లేళ్ల శ్రీధర్, బట్ట శ్రీను, నాదెండ్ల కోటేశ్వరరావు, పులి వెంకటేశ్వర్లు, గవిని పోతురాజు, పులి శ్రీనివాసరావు, జంగిలి రామారావు, బండికళ్ళ నరేష్,క్రాంతి, వాసిమళ్ల బ్రదర్స్ ,కీర్తి వెంకట్రావు, ఎబినైజర్ ,సల్లూరి అనిల్ ,కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాల పార్లమెంటు స్థానాలకు ఎసరు!

గంపెడు పిల్లల్ని కని సుఖ సంతోషాలతో జీవించండి అనే పాత కాలం రోజులు పోయాయి. ఒకరిద్దరు పిల్లలతో ఆనందంగా జీవించండి, ఆర్థిక ఇబ్బందులకు దూరంగా ఉండండి అంటూ పెద్దలు తమ పిల్లల్ని దీవించే కాలం వచ్చేసింది. అలాగే యువతలో కూడా కుటుంబ భవిష్యత్, ఆర్థిక పురోగతి వంటి విషయాలలో స్పష్టతతో ముందుకు అడుగు వేస్తున్నారు. ఈ కారణంగా దేశంలో జనాభా పెరుగుదల నియంత్రణలోకి వచ్చింది. అయితే ఇది ఉత్తరాదితో పోలిస్తే.. దక్షిణాదిలోనే ఒకింత ఎక్కువగా ఉంది. ఇక దేశంలో ఉత్తరాది ఆధిపత్యం అధికం, దక్షిణాది పట్ల చిన్న చూపు అన్న భావన దక్షిణాది వారిలో చాలా కాలం నుంచీ ఉంది. జాతీయ భాష అంటూ హిందీని నెత్తిన రుద్దుతున్నారనీ, హిందీ రాని వారిని అంటే ముఖ్యంగా దక్షిణాది వారిని దేశంలో రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారని దక్షిణాది వారు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి మొదటి నుంచీ ఉంది. జనాభా నియంత్రణ దేశ ప్రగతిని అత్యంత కీలకమంటూ గతంలో కేంద్రం విస్తృతంగా ప్రచారం చేసింది. కుటుంబ నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు కూడా ప్రకటించింది. దక్షిణాది రాష్ట్రాలలోనే కుటుంబ నియంత్రణ ప్రచారానికి ఉత్తరాదితో పోలిస్తే ఎక్కువ స్పందన కనిపించింది. అదే ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలకు జాతీయ రాజకీయాలలో ప్రాతినిథ్యం తగ్గిపోయే ముప్పును తెచ్చింది. షెడ్యూల్ ప్రకారం 2026లో నియోజకవర్గాల పునర్విభజన అంటూ జరిగితే లోక్ సభలో దక్షిణాది ప్రాతినిథ్యం గణనీయంగా తగ్గిపోయే ప్రమాదం ఉంది. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన జనాభా ప్రాతిపదికన 2026లో జరగాల్సి ఉంది. అలా జరిగితే దక్షిణాది నుంచి లోక్ సభ స్థానాలు తగ్గిపోయే అవకాశం ఉంది. అదే సమయంలో ఉత్తరాదిలో లోక్ సభ స్థానాల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. 2026లోజనాభా ప్రాతిపదికన నియోజకవర్గ పునర్విభజన జరిగితే.. ఐదు దక్షిణాది రాష్ట్రాలలో కలిపి 26లోక్ సభ నియోజకవర్గాలు తగ్గిపోతాయి. అదే ఉత్తరాది రాష్ట్రాలలో 31 స్థానాలు పెరుగుతాయి. ప్రపంచంలోనే జనాభా వేగంగా పెరుగుతున్న దేశంగా ఇంత కాలం అందరూ చెబుతూ వచ్చారు. అనతి కాలంలోనే జనాభా విషయంలో భారత్ చైనాను దాటేసి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరిస్తుందనీ అంచనాలు వేశారు. కానీ వాస్తవంగా భారత్ లో జనాభా తగ్గుతూ వస్తోంది. అది కూడా పూర్తిగా అన్ ప్రపోర్షనేట్ గా ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణ, కుటుంబ సంక్షేమం అంటే అమలు చేసిన పథకాలు దేశంలో జనాభా నియంత్రణ విషయంలో ప్రజలలో ఏదో ఒక మేరకు చైతన్యం తీసుకురావడమే. ఉత్తరాదితో పోలిస్తే ఈ చైతన్యం దక్షిణాదిలో ఎక్కువగా వచ్చింది. దీంతో ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో జనాభా నియంత్రణ విజయవంతంగా అమలైంది. అయితే కేంద్రం మాత్రం అన్ని గ్రాంటులు, నిధులు, కార్యక్రమాలను జనాభా ప్రాతిపదికన రాష్ట్రాలకు కేటాయించడంతో కుటుంబ నియంత్రణ పకడ్బందీగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగింది. ఈ విషయాన్ని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు పలు సందర్భాలలో కేంద్రానికి నిరసన రూపంలో తెలియజేశారు. కుటుంబ నియంత్రణ అమలు చేసిన రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సింది పోయి.. నిధుల్లో కొతేమిటని కూడా వారు పలు సందర్భాలలో నిలదీశారు. అదలా ఉంచితే.. ఇప్పుడు జనాభా ప్రకారం పునర్విభజన జరిగితే లోక్ సభ సీట్ల స్వరూపం పూర్తిగా మారుతుంది. ఉత్తరప్రదేశ్ , బీహార్, మధ్యప్రదేశ్ ,మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాలకు సీట్లు బాగా పెరుగుతాయి. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ , ఒడిశా,తెలంగాణ సీట్లు తగ్గుతాయి. 1971లో నియోజకవర్గాల పునర్విభజన జరిగినపుడు పెద్ద రాష్ట్రాల్లో ఒక్కో లోక్ సభ నియోజకవర్గాని కి ఓటర్లు 10 లక్షల నుంచి 10.6 లక్షల వరకు ఉన్నారు. ఈ 40 ఏళ్లలో సీట్ల సంఖ్య మారలేదుగానీ ఓటర్లు పెరిగారు. 2016 జనాభానే ప్రాతిపదికగా తీసుకుంటే రాజస్థాన్ లో ఒక్కో ఎంపీ 30 లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అదే తమిళనాడులో ఇది 18 లక్షలు మాత్రమే. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలో సంతానోత్పత్తి రేటు పడిపోయింది. ఆ సర్వే ప్రకారం 2015-16లో 2.2గా ఉన్న సంతానోత్పత్తి రేటు 2019-21 నాటికి 2.0కు పడిపోయింది. పునఃస్థాపన స్థాయి సంతానోత్పత్తి అనేది జనాభా ఒక తరం నుండి మరొక తరానికి సరిగ్గా భర్తీ చేసే స్థాయిని సూచిస్తుంది, తద్వారా స్థాయి తగినంత కాలం పాటు కొనసాగితే సున్నా జనాభా పెరుగుదలకు దారి తీస్తుంది. 1992-93, 2019-21 మధ్య కాలంలో దేశంలో టోటల్ ఫెర్టిలిటీ రేటు 3.4 నుంచి 2కు పడపోయింది. ఈ విధంగా టిఎఫ్ ఆర్ పడిపోవడమన్నది పట్టణాలలో 1992-93లో 2.7 వుండగా అది 2019-21లో అది 1.6కి పడిపోయింది. అయితే ప్రజలు నివసించే ప్రాంతంతో సంబంధం లేకుండా ఈ సంతానోత్పత్తి రేటు 20-24 మధ్య వయస్కులలో అధికంగా ఉంటుందనీ, ఆ తరువాత వయస్సు పెరిగే కొద్దీ క్రమంగా తగ్గిపోతుందని ఎన్ ఎఫ్ హెచ్ సర్వేలన్నీ తేల్చాయి. మహిళల్లో సంతానోత్పత్తి రేటు తగ్గడానికి అనేక కారణాల్లో అ విద్య కూడా ఒకటి. ప్రాథమిక పాఠశాల చదువు లేని మహిళల కంటే చదువుకున్న వారి సంతానోత్పత్తి రేటు తక్కువగా వుందని తేలింది. చదువు లేని మహిళల్లో టోటల్ ఫెర్టిలిటీ రేటు 2.8 వుండగా, చదువుకున్న మహిళ ల్లో అది 1.8 గా వుంది. దేశంలో మతాల వారీగా చూస్తే, హిందూ మహిళల్లో టిఎఫ్ ఆర్ 1.94, ముస్లిం మహిళల్లో 2.2, క్రిస్టియన్ మహిళల్లో 1.88, బౌద్ధుల్లో 1.39గా వుంది. కాగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ రేటు 1992-93లో 3.7 వుండగా అది 2019-21 కి 2.1 కి చేరుకుంది. ప్రస్తుతం భారత్ జనాభా సుమారు 140 కోట్లు వుంది. ఇది 2100 నాటికి 109 కోట్లు తగ్గే అవకాశం వుంది సర్వే పేర్కొంది ఇందుకు సంతానోత్పత్తి రేటు పడిపోవమే ప్రధాన కారణంగా నివేదికలు స్పష్టం చేశాయి. భారతదేశంలో స్త్రీల విద్య వ్యాప్తి చెందడంతో గర్భనిరోధక పద్ధతులు పెరుగుతాయని భావిస్తున్నారు. 2021లో భారత్‌లో సంతానోత్పత్తి 2.38 శాతం వుండగా 2100 నాటికి 1.6 శాతానికి పడిపోవచ్చు! 2030 నాటికి ప్రపంచం మొత్తం మీద వాతవరణంలో పెను మార్పులు సంభవిస్తాయని, ప్రజలు అస్సలు తట్టుకోలేని వేడిమి వుంటుందని, స్వచ్ఛమయిన నీరు లభించక ప్రజలు ఇబ్బందులు పడవలసి వస్తుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేగాక క్రమేపీ ప్రజల్లో రోగ నిరోధక శక్తి క్షీణిస్తుందనీ అన్నారు. ఫలితంగా ప్రజలు జబ్బుల బారిన పడి నానా ఇబ్బందులూ ఎదుర్కొంటారు. 1960లో భారత మహిళలు తమ జీవితకాలంలో కనీసం ఆరుగురు పిల్లల్ని కనగలిగే సామర్థ్యంతో ఉండేవారు. 2005 నాటికి ఇది ముగ్గురు పిల్లలకు పరిమితమైపోయింది. ఇదే ట్రెండ్ కొనసాగితే జాతీయ రాజకీయాలలో దక్షిణాది ప్రాతినిథ్యం నామమాత్రపు స్థాయికి పడిపోయే ప్రమాదం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. జనాభా ప్రాతిపదికతో పాటు ప్రాంతీయ ప్రాతినిధ్యానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఉత్తరాది రాష్ట్రాలలో కూడా జనాభా పెరుగుదల రేటు మందగించినప్పటికీ.. అది దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ.

# కమలానికి కాసుల వరద




న్యూఢిల్లీ, జూన్ 20, :బెల్లం చుట్టూ చీమలు చేరడం ఎలాగో, అధికార పార్టీల చుట్టూ బడా బాబులు. కార్పొరేట్ ఆసాములు చేరడం అలాగే సహజం. అలాంటప్పుడు, ఎనిమిదేళ్ళుగా కేంద్రంలో, ఇంచుమించుగా అంతే కాలంగా మరో పదహారు,పదిహేడు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బీజేపీ చుట్టూ పారిశ్రామిక వేత్తలు, కార్పొరేట్ శక్తులు చేరడం కూడా అంతే సహజం. అయితే ఇప్పుడు విషయం ఏమంటే రాజకీయ పార్టీల ఆదాయం లెక్కల్లో బీజేపే ప్రథమ స్థానంలో ఉందని, అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) ప్రకటించింది. అవును ఏడీఆర్ ప్రకారం దేశంలోనే అత్యంత సంపన్న పార్టీగా బీజేపీ అగ్రస్థానంలో నిలిచింది. రెండో స్థానంలో కాంగ్రెస్ ఉంది. 2020-21 సంవత్సర ఆదాయానికి సంబంధించిన గణాంకాలను ఏడీఆర్ విడుదల చేసింది. గతేడాదితో పోలిస్తే పార్టీల ఆదాయం భారీగా తగ్గింది.అవును,నిజమే. కరోనా దెబ్బ రాజకీయ పర్యలను కూడా వదల లేదు కావచ్చును. అదలా ఉంటే 2020-21 సంవత్సరానికి గానూ ఎనిమిది జాతీయ పార్టీలు కలిపి రూ.1,373.78 కోట్ల ఆదాయాన్ని పొందాయని నివేదిక వెల్లడించింది. ఇందులో బీజేపే ఒక్కటే 55 శాతం మనీ ఎగరేసుకు పోయింది. అలా బీజేపీ ఖాతాలో రూ.752.33 కోట్లు చేరాయి. ఆ తర్వాత రూ.285.76 కోట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంది. 2019-20 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 79.24 శాతం మేర బీజేపీ ఆదాయం తగ్గింది. అంతకు ముందు సంవత్సరంలో రూ.3,623 కోట్లు కాగా తాజాగా రూ.752.33 కోట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్ ఆదాయం కూడా గతంతో పోల్చితే 58.11 శాతం తగ్గింది. టీఎంసీ, ఎన్‌సీపీ, బీఎస్పీ, ఎన్పీపీ, సీపీఐ ఆదాయం కూడా భారీగానే తగ్గింది. అన్ని పార్టీల కంటే గరిష్ఠంగా ఖర్చు చేసింది. సుమారు రూ.566 కోట్ల మేర ప్రచారానికి వెచ్చించింది. రూ.180 కోట్ల ఖర్చుతో కాంగ్రెస్ తరువాతి స్థానంలో ఉంది. తృణమూల్ కాంగ్రెస్ రూ.93 కోట్లు ఖర్చు చేసింది.ఎందుకనో ఏడీఆర్ నివేదిక తెలుగు రాష్ట్రాల పార్టీల లెక్కలు చెప్పలేదు. కొంపతీసి తెలుగు రాష్ట్రాలను ఏలుతున్న పార్టీలను ఏడీఆర్ ప్రాంతీయ పార్టీలుగా భావించిందో ఏమో, అయినా తెరాస ఎంత రిచ్చో ... వేరే ఇంకెవరో చెప్పడం ఎందుకు, స్వయంగా పార్టీ అధ్యక్షులవారే పార్టీ ప్లేనరి వేదిక నుంచే టీఆర్ఎస్ సుసంపన్నమైన పార్టీగా పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీకి నిధుల కొరత లేదని తెలిపారు. తాను జాతీయ రాజకీయాల్లోకి వెళతామంటే నిధులు ఇస్తామని ఎంతోమంది ముందుకొచ్చారని కేసీఆర్ చెప్పుకొచ్చారు. టీఆర్ఎస్ పార్టీ దగ్గర రూ. 865 కోట్ల నిధులు ఉన్నాయని.. వాటిపై ప్రతి నెల 3.84 కోట్ల వడ్డీ వస్తోందని అన్నారు. ఆ వడ్డీ డబ్బు కూడా రూ.24 కోట్లు దాటిందని అన్నారు.ఇది కాక మరో వెయ్యి కోట్ల విలువ చేసే స్థిరాస్తులున్నాయని, ఆయనే చెప్పారు. సో.. తెలంగాణ రిచ్ స్టేట్, తెరాస రిచ్ పార్టీ .. కానీ, తెలంగాణ ప్రజలు మాత్రం కాదు. ఒక్కొకరి నెత్తిన లక్షన్నర వరకు అప్పుంది.

# ఇక ఒక్క ప్రాంతం నుంచే పోటీ

న్యూఢిల్లీ, జూన్ 20, :ఒకే అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ అసెంబ్లీ /లోక్ సభ స్థానాల్లో పోటీ చేయకుండా ఆంక్షలు విధించాలని, కేంద్ర ఎన్నికల సంఘం, 2004 నుంచే కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. అయితే, కారణాలు ఏవైనా, ప్రభుత్వాలు మాత్రం ఆ ప్రతిపాదనను పక్కన పెట్టాయి. అయితే ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం మళ్ళీ, మరోసారి అదే ప్రతిపాదనను ప్రభుత్వం ముందుంచింది. ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ స్థానాల నుంచి పోటీ చేయడంపై నిషేధం అయినా విధించండి లేదంటే, రెండు స్థానాల నుంచి పోటీ చేసిన అభ్యర్థి రెండు స్థానాలలో గెలిచి, ఏదో ఒక స్థానానికి రాజీనామ చేయవలసి వస్తే, సదరు అభ్యర్థి నుంచి భారీ జరిమానా వసూలు చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. కేంద్ర న్యాయ శాఖ లెజిస్లేటివ్ సెక్రటరీతో ఎన్నికల సంస్కరణల పై జరిపిన చర్చల్లో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఈ ప్రతిపాదన చేశారు.. సుమారు ఇరవై ఏళ్ల క్రితమే వచ్చిన ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ముందుకు మళ్లీ తీసుకొచ్చింది. ఒక అభ్యర్థి రెండు స్థానాల్లో పోటీ చేసి గెలిచినా.. ఒక స్థానం నుంచి రాజీనామా చేయక తప్పదు. అప్పుడు రెండవ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమవుతుంది. ఉప ఎన్నిక ఎన్నికల నిర్వహణకు అయ్యే ఆర్థిక భారం ప్రభుత్వ ఖజానాపై పడుతోందని ఎన్నికల సంఘం తెలిపింది. అంతేగాక ఎన్నికల సమయంలో సిబ్బంది చాలా మంది అవసరమవుతున్నారని పేర్కొంది.రెండు స్థానాల్లో పోటీ చేసి గెలుపొందిన వారు ఒక స్థానానికి రాజీనామా చేస్తే జరిమానా విధించాలని సూచించింది ఈసీ. శాసనసభ, శాసన మండలి ఎన్నికల్లో పోటీ చేసి రాజీనామా చేసిన వారికి రూ.5 లక్షలు, లోక్‌సభకు పోటి చేసే అభ్యర్థులకు రూ.10 లక్షలు జరిమానాగా విధించాలని ప్రతిపాదించింది. 1996లో ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని సవరించి ఒక వ్యక్తి రెండు కంటే ఎక్కువ స్థానాల నుంచి ఎన్నికల్లో పోటీ చేయకుండా నియంత్రించారు. అంతకుముందు వరకు ఒక అభ్యర్థి ఎన్ని స్థానాల్లోనైనా పోటీ చేసే వీలుండేది. 1996 సవరణ తర్వాత ఒక అభ్యర్థి రెండు స్థానాలు మించి పోటీ చేయకుండా ఆంక్షలు విధించిన, పార్టీల ముఖ్య నేతలు రెండు స్థానాల్లో పోటీ చేస్తూనే, ఉన్నారు. 2014 లోక్ సభ ఎన్నికలలో ప్రధాని నరేంద్ర మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లోని వడోదరా, ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసి స్థానల నుంచి పోటీ చేసి రెండు చోట్ల విజయం సాధించారు. ఆ తర్వాత వడోదర స్థానానికి రాజీనామా చేసారు. అలాగే, 2019లో రాహుల్ గాంధీ యూపీలోని అమేథి, కేరళలోని వయానార్ నియోజక వర్గాల్ నుంచి పోటీ చేసినా, అమేథిలో అయన ఓడి పోవడంతో రాజానామా చేయవలసిన అవసరం రాలేదు.ఇలా, కీలక నేతలు సైతం రెండేసి స్థానాల నుంచి పోటీ చేయడంతో ఉప ఎన్నికలు అనివార్యం అవుతూనే ఉన్నాయి. అసెంబ్లీ, లేదా లోక్ సభ ఎన్నికల్లో రెండేసి స్థానాల్లో పోటీ చేయడమే కాకుండా, పదవిలో ఉండగానే పార్లమెంట్ సభ్యులు అసెంబ్లీ ఎన్నికల్లో, అసెంబ్లీ సభ్యులు లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయడం వలన కూడా ఉప ఎన్నికలు, అనవసర వ్యయం అనివార్య మవుతున్నాయి.

## జగనన్న లే ఔట్ పరిశీలన



గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి జూన్ 20 : మండలపరిదిలోని కేసరపల్లి గ్రామంలో జగనన్న లే ఔట్ ను గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య గారు అధికారులతో కలిసి పరిశీలించారు. గన్నవరం గ్రామానికి చెందిన 1200 మంది లబ్ధిదారులకు కేసరపల్లి లే ఔట్ లో స్థలాలు మంజూరయ్యాయని, లబ్ధిదారులకు అందించవలసిన ప్లాట్ల అభివృద్ధి పనులు పరిశీలించి తదుపరిపరి పనులు వేగవంతం చేయవలసిందిగా గన్నవరం పంచాయితీ కార్యదర్శి నక్క రాజేంద్రవరప్రసాద్, వి.ఆర్.ఓ లోకేష్, సర్వేయర్ శ్రీనివాస్ కు ఆదేశించారు. మిగిలిన వారితో పాటుగా గన్నవరం లబ్ధిదారులకు కూడా త్వరితగతిన ప్లాట్లు అందించాలని సూచించారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న సర్పంచ్ నిడమర్తి



గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి జూన్ 20::గన్నవరం సర్పంచ్ నిడమర్తి నాగేశ్వరరావులు సోమవారం పలు ప్రేవేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రోటరీ కల్యాణ మండపంలో జరిగిన పి.డి.వి.కె.ప్రసాద్ కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. అనంతరం విజయ మెడోస్ లో జరిగిన పెండ్యాల సాంబశివరావు తల్లి అన్నపూర్ణమ్మ, కస్తూరి అప్పారావు అత్తగారి సంస్మరణ సభలో పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాడిగడప రవి(మాస్టారు) పాల్గొన్నారు.

## యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ (వై.ఎమ్.సి.ఏ) పల్నాడు జిల్లా చైర్మన్‌గా చుక్క విన్సెంట్ పాల



చిలకలూరిపేట: 20-జూన్(ప్రజా పాలన ప్రతినిధి) యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ (వై.ఎమ్.సి.ఏ) పల్నాడు జిల్లా చైర్మన్ గా స్థానిక వై.ఎమ్.సి.ఏ. గౌరవ అధ్యక్షులు చుక్క విన్సెంట్ పాల్ నియమితులైనారు. ఈ మేరకు ఆ సంస్థ అమరావతి సబ్ రీజియన్ భాద్యులు ఏ.జె.సి. శోభన్ బాబు, వై. ఏ.ఎస్. స్టాన్లీ బాబు నియామక పత్రం అందజేశారు. పలు సేవా సంస్థల్లో సేవలందిస్తున్న విన్సెంట్ పాల్ గత 25 ఏళ్లుగా యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ సేవా సంస్థలో అనేక స్థానిక పదవులు అలంకరించారు. వృత్తిరీత్యా విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడైన విన్సెనెట్ పాల్ యువతలో నిఘూడంగా దాగి ఉన్న శక్తులను వెలికి తీసి వారిని సమాజానికి పనికొచ్చే పౌరులుగా తయారు చేయటంలో కీలకంగా పనిచేశారు. క్రైస్తవ మత విద్యార్థులనే కాకుండా ఇతరులను కూడా సామాజిక సేవ వైపుకు మరలించారు. విన్సెంట్ పాల్ పల్నాడు జిల్లా చైర్మన్ గా ఎంపిక కావడం పట్ల పలువురు స్థానిక స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు ఆయనను అభినందించారు. సమాజ సేవయే పరమావధిగా భావించే విన్సెంట్ పాల్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## పవన్ కళ్యాణ్ యాత్రను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు



చిలకలూరిపేట:20-జూన్(ప్రజా పాలన ప్రతినిధి) పట్టణం. జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజా రమేష్ మాట్లాడుతూ,నిన్న జరిగిన కౌలు రైతు రైతు భరోసా యాత్ర లో భాగంగా చిలకలూరిపేట కు విచ్చేసిన పవన్ కళ్యాణ్ యాత్రను విజయవంతం చేసిన మూడు మండల అధ్యక్షులు పటాన్ ఖాదర్ భాషా, గళ్ళ వెంకట రావు, పిచ్చయ్య గారికి కి చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు, జనసేన నాయకులకు కు,కార్యకర్తలకు కు, వీర మహిళకు ప్రత్యేక ధన్యవాదాలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రాంపయర్రం పాలెం గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి జూన్ 20: గోకవరం మండలం రాంపయర్రంపాలెం గ్రామం లో బాదుడే బాదుడు కార్యక్రమం క్లస్టర్ ఉంగరాల రాము తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ సత్యం వెంకటేశ్వరరావు (పెద్దఅబ్బులు) ఆధ్వర్యంలో నిర్వహించి ఇంటింటికి తిరిగి బాదుడే బాదుడు కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై పెనుభారం మోపి ఆర్థికంగా ప్రజలు కష్టాల పాలవుతున్నారు అని రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా ఎమ్మెల్యేగా జ్యోతుల నెహ్రూని గెలిపించుకుని ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించు కుందామని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ మంగరాతు రాము,ఉంగరాలు రాము,దొడ్డ విజయ్,నారా ప్రసాద్,బాదంపూడి ప్రకాష్,ఇది అశోక్,ఉంగరాలు గణేష్,పోసిన ప్రసాద్,ఎస్ బాబు, గుండా శివప్రసాద్,నందం పాపారావు,ఆకుల కాశి, జాజుల అవతారం,నరాల మురళి,పప్పు రాఘవులు,గొల్లపల్లి అల్లెలుయా,పప్పు రాంబాబు,గుడిసె శేషయ్య, పిట్టా అరుణ్, కాళ్ళ గాంగేశ్వర రావు,వరసాల గుబ్బరాజు,గంటా చంద్రావు,పంతం వీరబాబు,గుడిసె లక్ష్మీనారాయణ, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## 'విక్రమ్' ట్రైలర్ లో టాలీవుడ్ స్టార్ హీరోస్.. అదేలా?



యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'విక్రమ్'. దాదాపు నాలుగేళ్ల విరామం తరువాత కమల్ నుంచి వచ్చిన చిత్రమిది. రాజకీయాల్లోకి ప్రవేశించిన నేపథ్యంలో ఆయన గత కొన్నేళ్లుగా సినిమాలకు దూరంగా వుంటూ వస్తున్నారు. నాలుగేళ్ల విరామం తరువాత పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన 'విక్రమ్' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ ఊహలకు అందని స్థాయిలో వసూళ్ల వర్షం కురిపిస్తూ విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది.వరల్డ్ వైడ్ గా భారీ స్థాయిలో విడుదలైన ఈ మూవీ కేవలం రెండు వారాల్లోనే రూ. 300 కోట్ల మైలు రాయిని దాటి సంచలనం సృష్టించింది. విజయ్ సేతుపతి ఫహద్ ఫాజిల్ నరేన్ కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీ యాక్షన్ చిత్రాల్లో సరికొత్త ఒరవడికి శ్రీకారం చేడుతూ భారీ వసూళ్ల దిశగా పయనిస్తోంది. కమల్ కు హిట్ లభిస్తే చాలనుకుంటే ఈ మూవీ ఆయనకు ఊహించని విధంగా బ్లాక్ బస్టర్ హిట్ ని అందించింది. దీంతో కమల్ చెప్పలేని ఆనందంలో మునిగితేలుతున్నారు.ఈ స్థాయి విజయాన్ని ఈ మూవీ అందిస్తుందని ఊహించని కమల్ తన ఆనందాన్ని బహుమతుల రూపం లో వ్యక్తం చేయడం విశేషం. దర్శకుడు లోకేష్ కనగరాజ్ కు లాస్ట్ లీ కార్ చిన్న గెస్ట్ క్యారెక్టర్ లో నటించిన హీరో సూర్యకు రోలెక్స్ వాచ్ డైరెక్షన్ టీమ్ మెంబర్స్ కి ప్రత్యేకంగా బైక్ లు.. స్పెషల్ డిన్నర్ పార్టీ ఇస్తూ వార్తల్లో నిలిచారు. ఇదిలా వుంటే ఈ మూవీ కమల్ విజయ్ సేతుపతి ఫహద్ నరేన్ లు కాకుండా మన టాలీవుడ్ స్టార్స్ చేసి వుంటే ఎలా వుంటుంది?అందులో క్రేజీ హీరోలైన సూపర్ స్టార్ మహేష్ బాబు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చేసి వుంటే ఎలా వుంటుంది? అనే గమ్మత్తైన ఊహతో 'విక్రమ్' ట్రైలర్ లో ఈ నలుగురు టాలీవుడ్ స్టార్లని కలిపి కట్ చేసిన ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. మహేష్ బాబు నటించిన 'సరిలేరు నీకెవ్వరు' సీన్స్ తో ట్రైలర్ ని మొదలు పెట్టాడు. ఆ తరువాత సాహెూ విజువల్స్ అరవింద సమేత లోని ఫైట్ సీక్వెన్స్...సాహెూ క్లైమాక్స్ ఛేజ్ ... మధ్య మధ్యలో విక్రమ్ విజువల్స్ డైలాగ్స్ ని కంటిన్యూ చేస్తూ ఈ నలుగురు స్టార్స్ తో 'విక్రమ్' ని చేస్తే ఎలా వుంటుందో శాంపిల్ చూపించారు.మెయిన్ లీడ్ లలో సూపర్ స్టార్ మహేష్ ని ఆ తరువాత క్యారెక్టర్ లో ప్రభాస్ ఎన్టీఆర్ లని చూపించి ఈ ముగ్గురు వున్న సినిమాలో మెరుపులాంటి గెస్ట్ పాత్రలో బన్నీ నటిస్తే ఎలా వుంటుందని చూపించిన తీరు ఎక్స్ ట్రార్డినరీగా వుంది.ప్రస్తుతం ఈ ట్రైలర్ పర్ ఫెక్ట్ గా కుదరడంతో నెట్టింట వైరల్ గా మారింది. 'విక్రమ్' మూవీలో టాలీవుడ్ స్టార్ హీరోస్.. నటించారా? అదేలా? అని అంతా ఆశ్చర్యంగా చూస్తున్నారు. ఇది ఫ్యాన్ మేడ్ ట్రైలర్ అని తెలిసి ఈ ముగ్గురు కలిసి ఓ సినిమాలో నటిస్తే చూడాలని వుందని చాలా మంది నెటిజన్ లు కోరుకుంటున్నారు.

## రామ్ చరణ్' సినిమాలో స్టార్ హీరో తల్లి ?



మెగా పవర్ స్టార్ 'రామ్ చరణ్ తేజ్' విజువల్ ఇంద్రజాలికుడు శంకర్ కాంబినేషన్ లో రాబోతున్న పాన్ ఇండియా సినిమా గురించి తాజాగా ఒక ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వినిపిస్తోంది. పక్కా పొలిటికల్ బ్యాక్ డ్రాప్ తో రాబోతున్న ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్ర ఉంది. ఈ పాత్రలో స్టార్ హీరో రణబీర్ కపూర్ తల్లి 'నీతూ కపూర్' నటించబోతుందని తెలుస్తోంది. ఆమెది పవర్ ఫుల్ రాజకీయ నాయకురాలి పాత్ర అట.ఈ సినిమాలో కియారా అద్వానీని హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ రాబోతున్న ఈ భారీ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ హీరో కూడా నటిస్తున్నారని తెలుస్తోంది. ఈ చిత్రంలో 20 నిమిషాల నిడివి కలిగిన ఓ పవర్ ఫుల్ పాత్ర ఉందట. ఇక సహజంగానే తన సినిమాల్లో హీరోల్ని డిఫరెంట్ గెటప్స్ అండ్ మేకప్స్ తో చూపించే ఆనవాయితీ ఉన్న శంకర్, ఈ భారీ సినిమాలో రామ్ చరణ్ ను కూడా చాల వినూత్నంగా చూపించబోతున్నాడట.

## పాకిస్థాన్ రెస్టారెంట్ ముందు అలియా భట్



ఆర్ఆర్ఆర్ సినిమా ద్వారా తన స్థాయిని మరో రేంజ్ కు పెంచుకున్న ఆలియాభట్ అంతకు ముందు వచ్చిన గంగుభాయ్ ఖతీయవాడి సినిమాతో కూడా మంచి సక్సెస్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాలో మొదటిసారి ఒక వేశ్య పాత్రలో కనిపించింది. ముంబై రెడ్ లైట్ ఏరియాకు చెందిన రియల్ లైఫ్ క్యారెక్టర్ గంగుభాయ్ పాత్రలో ఆమె నటించిన విధానం విమర్శకుల ప్రశంసలను అందుకుంది.అయితే ఆ సినిమాలోని ఒక సన్నివేశాన్ని ఉపయోగించుకుని ఇటీవల పాకిస్తాన్ రెస్టారెంట్ డిజైన్ చేసిన యాడ్ పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఆ కమర్షియల్ ప్రకటనపై ట్రోల్స్ కూడా మొదలయ్యాయి. గంగుభాయ్ ఖతీయవాడి సినిమాలో ఒక సన్నివేశంలో అలియా భట్ తన రూమ్ బయట నిలబడి వేశ్యగా దారిన పోయే వారిని పిలుచుకుంటూ ఉంటుంది.ఆ సన్నివేశం మొత్తం సినిమా లోనే చాలా హైలెట్ గా నిలిచింది. అంతే కాకుండా చాలా ఎమోషనల్ గా కూడా అనిపించింది అని కొంతమంది సినీ ప్రముఖులు స్పందించారు.వేశ్య పాత్రను చాలా ఎమోషనల్ గా హైలెట్ చేసిన అలియా క్రిటిక్స్ నుంచి కూడా పాజిటివ్ కామెంట్స్ అందుకుంది. అయితే అలాంటి సన్నివేశాన్ని ఉపయోగించుకుని ఇటీవల పాకిస్థాన్ కు చెందిన ఓ రెస్టారెంట్ ఒక ఆఫర్ ను ప్రకటిస్తూ ఆలియా భట్ ను హైలెట్ చేశారు.సోమవారం రోజు పురుషులకు ప్రత్యేకంగా ఆఫర్ ఉంది అంటూ అలియా పిలుస్తున్నట్లు గా ఆ కమర్షియల్ యాడ్ ను చూపించారు. దీంతో ఇలాంటి పిచ్చి పనులు తప్ప మరో ఆలోచనలు రావా అని నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆ రెస్టారెంట్ యాజమాన్యం పై విరుచుకుపడుతున్నారు. మరోసారి మీ బుద్ధి పోనిచ్చుకున్నారు కాదు అంటూ.. ఈ విషయంలో మీకు తప్పకుండా సలహాలు కావాలి అంటే సోషల్ మీడియా లో చాలామంది ఉన్నారు అని చివాట్లు పెడుతున్నారు. ఇక అందుకు సంబంధించిన వీడియో అయితే ప్రస్తుతం ఇంటర్నెట్ ప్రపంచంలో వైరల్ గా మారుతోంది.

## 'అంటే..'ఎఫెక్ట్.. దసరాపై గట్టిగా పడనుందా?



న్యాచురల్ స్టార్ నాని నుంచి చాలా కాలం తర్వాత వచ్చిన ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అంటే..సుందరానికీ!'. యంగ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ తెరకెక్కించిన ఈ చిత్రంలో నజ్రియా నజీమ్ హీరోయిన్ గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని వై. రవిశంకర్ ఈ మూవీని నిర్మించగా.. వివేక్ సాగర్ స్వరాలు అందించారు. భారీ అంచనాల నడుమ జూన్ 10న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకుంది.కానీ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. వీకెండ్ వరకు మంచి ఫ్లో చూపించిన ఈ చిత్రం.. వర్కింగ్ డేస్ లోకి అడుగు పెట్టగానే వీక్ అయిపోయింది. రూ. 31 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలోకి దిగిన ఈ మూవీ.. ఇప్పటి వరకు రూ. 18.91 కోట్ల రేంజ్ లో షేర్ ను రాబట్టింది. టార్గెట్ ను రీచ్ అవ్వాలంటే భారీ గ్రోత్ ని చూపించాల్సిన అవసరం ఉన్నప్పటికీ ఆ పరిస్థితి కనిపించడం లేదు.దీంతో నాని ఖాతాలో మరో ఫ్లాప్ ఖాయమని అంటున్నారు. ఇదిలా ఉంటే.. 'అంటే..సుందరానికీ!' ఎఫెక్ట్ నాని తదుపరి చిత్రమైన 'దసరా'పై గట్టిగా పడనుందంటూ తాజాగా ఓ టాక్ బయటకు వచ్చింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేశ్ హీరోయిన్ నటిస్తోంది. సముద్ర ఖని జరీనా వాహెబ్ సాయి కుమార్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.తెలంగాణలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ మూవీలో నాని తన గత చిత్రాలకు పూర్తి భిన్నంగా ఊర మాస్ పాత్రలో కనిపించబోతున్నాడు. మరియు తొలిసారి పూర్తి తెలంగాణ యాసలో మాట్లాడబోతున్నాడు. ఎస్ ఎల్ వీ సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి హై బడ్జెట్ తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం నిర్మిస్తున్నారు.అయితే నాని నటించిన తాజా చిత్రం 'అంటే..సుందరానికీ' బాక్సాఫీస్ వద్ద బోల్తా పడటంతో.. 'దసరా' మేకర్స్ ఆలోచనలో పడ్డారట. సినిమా బడ్జెట్ లో ఓ ఇరవై శాతం తగ్గిస్తే మంచిదని నిర్మాతలు భావిస్తున్నట్లు టాక్ నడుస్తోంది.నిజానికి 'దసరా' నాని కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోన్న సినిమా. కానీ 'అంటే..' ఫ్లాప్ దిశగా దూసుకుపోతుండటంతో.. నాని మార్కెట్ డల్ అయ్యే అవకాశాలు ఎంతైనా ఉన్నాయి. అందుకే 'దసరా' బడ్జెట్ కు కోత వేయాలని మేకర్స్ నిర్ణయించుకున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది.

## నేను ఆ మాట చెప్పడంతో పవన్ షాకయ్యారు: అడివి శేష్



ఎలాంటి సినిమా నేపథ్యం లేకుండా ఇండస్ట్రీలో హీరో స్థాయి వరకూ రావడం .. ఆ స్థానాన్ని నిలబెట్టుకోవడం సాధ్యం కాదనే టాక్ ఉంది. కానీ చిరంజీవి .. రవితేజ .. శ్రీకాంత్ .. నాని వంటివారు టాలెంట్ ముఖ్యమనే విషయాన్ని నిరూపించారు. తాజాగా అలాంటివారి జాబితాలో అడివి శేషు కూడా చేరిపోయాడు. చిన్న చిన్న వేషాల నుంచి హీరో వేషాల వరకూ వెళ్లిన అడివి శేష్ ఆ తరువాత 'క్షణం ' .. 'గూఢచారి' .. ' ఎవరు' సినిమాలతో హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ ను తెచ్చుకున్నాడు. తాజాగా 'ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే'లో ఆయన పాల్గొన్నాడు.ఈ ఇంటర్వ్యూలో అడివి శేష్ మాట్లాడుతూ .. "నేను పుట్టింది ఇక్కడే .. పెరిగిందంతా అమెరికాలో. అయితే తెలుగు నేలను గానీ .. తెలుగు భాషను గాని నేను మరిచిపోలేదు. మా నాన్నగారికి సినిమాల్లోకి రావాలని ఉండేది .. కానీ కాలం అందుకు సహకరించలేదు. ఇక నాకు హీరోను కావాలని ఉండేది .. తెలుగు సినిమాలపై శ్రద్ధ పెరుగుతూ వచ్చింది. నేను దాచుకున్న డబ్బుతో 'కర్మ' అనే ఒక సినిమా చేశాను. ఆ సినిమా తెలుగులో అసలు ఆడలేదుగానీ స్పానిష్ అనువాద హక్కులు అమ్మడం వలన 60 శాతం డబ్బులు వచ్చాయి.తెరపై నటుడు ఆ పాత్రకి తగినట్టుగా కనిపించాలనేది నా ఉద్దేశం .. అందువల్లనే 84 కేజీలు ఉన్న నేను 'మేజర్' సినిమా కోసం 73 కేజీలకు వచ్చేశాను. నేను బాలీవుడ్ ఆర్టిస్ట్ లా ఉంటాననీ .. విలన్ రోల్స్ చేస్తే బాగుంటుందని దిల్ రాజు అన్నారు.అందువలన ఆరంభంలో ఆ తరహా పాత్రలు చేయవలసి వచ్చింది. ఇక పవన్ కల్యాణ్ గారు నేను హిందీ ఆర్టిస్ట్ ను అనుకుని నాతో హిందీలో మాట్లాడేవారు. నేను తెలుగువాడినని చెప్పడంతో ఆయన ఆశ్చర్యపోయారు. ఇప్పటికీ చాలామంది అదే భావనలో ఉన్నారు.ఫారిన్ లో ఉన్నప్పుడు ఒక పంజాబీ అమ్మాయిని ప్రేమించాను. నా పుట్టినరోజునే ఆమె పెళ్లి జరిగింది. ఆ తరువాత భయమో .. ఇబ్బందో తెలియదుగానీ పెళ్లిపై అంతగా ఆసక్తి లేకుండా పోయింది. ఇప్పుడు నా పెళ్లిని గురించి కాకుండా నా కెరియర్ ను గురించి ఆలోచిస్తున్నాను. 'గూఢచారి 2' .. 'హిట్ 2'తో పాటు మరో మూడు ప్రాజెక్టులు చేయవలసి ఉంది.ఈ ఐదు సినిమాలు కూడా విభిన్నమైన కంటెంట్ తో రూపొందనున్నాయి. ఎలాంటి నేపథ్యం లేకపోయినా నా ప్రవర్తన నన్ను ఇండస్ట్రీలో నిలబెడుతుందని భావిస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చాడు.

## విరాటపర్వం అక్కడ కూడా ఇదే పరిస్థితి

రానా.. సాయి పల్లవి జంటగా నటించిన విరాటపర్వం సినిమా తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పాజిటివ్ రివ్యూలు వచ్చిన ఈ సినిమా ఖచ్చితంగా అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ సాధ్యం అనుకున్నారు. కాని అనూహ్యంగా సినిమాకు వసూళ్లు మరీ తక్కువగా వస్తున్నాయి. సాయి పల్లవి మరియు రానా ల కాంబో కు మంచి స్పందన వచ్చినా కూడా వసూళ్లు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి.తెలుగు రాష్ట్రాల్లో అత్యంత తక్కువ వసూళ్లు నమోదు అవుతున్నట్లుగా ఇప్పటికే బాక్సాఫీస్ రిపోర్ట్ లు అందుతున్నాయి. ఇక ఓవర్సీస్ లో కూడా పరిస్థితి అలాగే ఉందని తెలుస్తోంది.విరాటపర్వంకు ముందు విడుదల అయిన అంటే సుందరానికి సినిమా మిలియన్ డాలర్లను వసూళ్లు చేయడం జరిగింది. నాని సినిమాకు యావరేజ్ టాక్ వచ్చినా కూడా భారీగానే వసూళ్లు నమోదు అయ్యారు.విరాటపర్వం తెలుగు రాష్ట్రాల్లో వసూళ్లు పెద్దగా రాబట్టలేక పోయినా కూడా ఖచ్చితంగా ఓవర్సీస్ లో సాయి పల్లవి వల్ల లేదంటే సినిమా కు వచ్చిన రివ్యూల వల్ల మంచి వసూళ్లు నమోదు అవుతాయనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. కాని అక్కడ కూడా వసూళ్ల విషయం లో తీవ్రంగా నిరాశ తప్పలేదు.రానా మరియు సాయి పల్లవి ల నటనకు పాజిటివ్ మార్కులు పడ్డా వసూళ్లు మాత్రం చాలా నెగటివ్ గా ఉన్నాయి.



మొదటి నాలుగు రోజుల్లో యూఎస్ లో వచ్చిన వసూళ్ల లెక్కలు చూస్తే బ్రేక్ ఈవెన్ కు చాలా దూరం లో ఉండి పోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.సాయి పల్లవి ఇమేజ్ మరియు ఆమె కు ఉన్న లేడీ పవర్ స్టార్ ట్యాగ్ థియేటర్ కు జనాలను రప్పించడంలో ఘోరంగా విఫలం అయ్యింది అంటూ కామెంట్స్ వస్తున్నాయి.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com